## సృజనాత్మకత పెరిగేలా ప్రదర్శనలను వినియోగించాలి



వైజ్ఞానిక ప్రదర్శన దృశ్యాలు 2లో..


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 4, డిసెంబర్, 2022 16 పేజీలు


## ఎట్టకేలకు ఎన్నికలకు.. సై

### ఎన్నికల ప్రక్రియ షురూ

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త : సింగరేణి సంస్థలో మూడు నెలల కాలంలో గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర కార్మిక శాఖ నుంచి సింగరేణి యాజమాన్యంకు లేఖలు అందాయి. ఈ మేరకు నవంబర్ 29వ తేదీన కేంద్ర కార్మిక శాఖ అధికారులు పంపించిన లేఖ అందినట్లు యాజమాన్యం ధ్రువీకరించింది. ఈ మేరకు ఈ నెల 5వ తేదీన కార్మిక సంఘాలతో సింగరేణి యాజమాన్యం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసింది..**

సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘంగా కొనసాగుతున్న టిబిజికెఎస్‌తోపాటు అయిదు కేంద్ర కార్మిక సంఘాలు, రెండు విప్లవ కార్మిక సంఘాలు, మరే కార్మిక సంఘం ఉనికిలో ఉన్న సంఘాలకు ఆహ్వానం పంపింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభించడానికి యాజమాన్యం సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం మరో రెండు నెలలో పూర్తిగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తారు. మొత్తం మీద ఎన్నికల సైరన్ ఊహించని విధంగా మోగినట్లయింది.

సింగరేణి కాలరీస్ సంస్థలో ఎన్నికలు ఎప్పుడు





2లో..



## అసలు గుట్టు రూ.5లక్షలు



2లో..

- మావోల లేఖలో కొత్తకోణం
- వెలుగులోకి కలెక్షన్ల బండారం
- వార్తల్లోకి డిసిఓ వ్యవహారం
- మావోల హెచ్చరికతో కంగుతిన్న ఆదివాసీ నేత
- డిసిఓకి వకాల్తాపై కంగారు
- అంతర్మధనంలో ప్రభుత్వ ఉద్యోగి
- మాఫియా ఆగడాలు ఆగేనా..?

ప్రభాతవార్త ప్రతినిధి, ములుగు

ఇసుక సొసైటీల్లో అక్రమాలను వివరిస్తూ మీడియాలో వచ్చిన కథనాలను జీర్ణించుకోలేక డిసిఓ కార్యాలయం పక్షాన వకాల్తా పుచ్చుకొని పాత్రికేయున్ని తప్పబట్టే ప్రయత్నం చేసిన ఓ గిరిజన నాయకుడు,ఓ ఉద్యోగి అదే డిసిఓ కార్యాలయంలో అక్రమాలకు సంబంధించి మావోలు హెచ్చరిస్తూ చేసిన ప్రకటనతో ఖంగుతున్నారు.మావోల లేఖలో డిసిఓ కలెక్షన్ల వ్యవహారం స్పష్టంగా పొందుపర్చడంతో మావోలకు వ్యతిరేకంగా ప్రకటన ఇవ్వాలా...? డిసిఓకు ఇంతటితో దూరంగా ఉండాలా..?అనే సందిగ్ధంలో ఉన్నట్లుగా తెలస్తోంది.

## సామాన్యుడికి పోలీసులు అందుబాటులో ఉండాలి





8లో..

వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఏ.వి.రంగనాథ్ బాధ్యతలు స్వీకరణ

## మహబూబాబాద్, ఇల్లందులపై అశపడుతున్న కామ్రేడ్లు

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

రాష్ట్ర రాజకీయాలలో వస్తున్న మార్పులతో బిజెపి మినహ అన్నిపార్టీలకు కామ్రేడ్ల సహకారం తప్పనిసరిగా కన్పిస్తుంది గతంలో వామపక్షాలను అతిహీనంగా మాట్లాడటమే గాక డబ్బడం పార్టీలని తోకపార్టీలని తన ఇస్టాను సారంగా మాట్లాడిన కెసిఅర్‌కు ఇప్పుడు తప్పని సరిగా వామపక్షాల మద్దతు ఉంటేనే బయట పడలేమనే అలోనకు రావడం, అందుకు కారణం కూడా లేకపోలేదు బిజెపి అతివేగంగా ముందుకు వస్తుండటంతో అపార్టీని కట్టడి చెయ్యడం ఒక్క టిఅర్ఎస్ వల్ల కాదనే అబిప్రాయంకు వచ్చారేమో గాని ఇప్పుడు కామ్రేడ్లను దువ్వుతున్నారు.



2లో..

# సృజనాత్మకత పెరిగేలా ప్రదర్శనలను వినియోగించాలి

### ప్రభుత్వ సదూపాయాలను సద్వినియోగం చేసుకోవాలి
### నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వం తోడ్పాటు
### హాజరైన విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి



**భూపాలపల్లి, డిసెంబర్ 03, ప్రభాతవార్త**
విద్యార్థులు తమలో సృజనాత్వకత పెంచుకునేందుకు విజ్ఞాన ప్రదర్శన పోటీలను వినియోగించుకోవాలని, ఒకరి ఆలోచనలు ఇతరులు తెలుసుకోవటం వల్ల మన జ్ఞాన సంపద పెరుగుతుందని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మాంటీస్సోరీ పాఠశాలలో శనివారం జిల్లాస్థాయి విజ్ఞానిక ప్రదర్శన పోటీలను మంత్రి సబితాఇంద్రారెడ్డి, టిఎస్ఎంఐడబ్ల్యూసి చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, పాఠశాల విద్యా సంచాలకులు దేవసేన, వరంగల్ ఎంపి పసునూరి దయాకర్, జిల్లా కలెక్టర్ భవేవ్‌మిశ్రా, భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సరస్వతిదేవి, సివిరామన్, శ్రీనివాసరామానుజన్‌ల చిత్రపటాలకు పూలమాల వేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంటే సీఎం కేసిఆర్‌కు ప్రత్యేక ప్రేమ ఉందని, జిల్లా అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తారని అన్నారు. జిల్లాలో విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ సీఎస్ఆర్ నిధుల ద్వారా 10 పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ తరగతులు, నైపుణ్యత గల 17 మంది విద్యార్థులకు ఐఐటి, నీట్ శిక్షణ కోసం ట్యాబ్‌లను పంపిణీ చేసిన కలెక్టర్‌ను ప్రశంసించారు. మారుమూల ప్రాంతాలకు అభివృద్ధి ఫలాలు అందించాలనే లక్ష్యంతో సీఎం కేసిఆర్ చిన్న జిల్లాలను ఏర్పాటు చేశారని, విద్యారంగంలో జిల్లాలో కలెక్టర్ చేస్తున్న కృషిని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు తమ గ్రామాల్లో గల పాఠశాలల అభివృద్ధి కోసం ముందుకు రావాలని, జిల్లాలో ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు ఆలోచించేలా ప్రోత్సహించాలని సూచించారు. మన ఊరి మనబడి కార్యక్రమం ద్వారా మౌలిక సదూపాయాల కల్పన, పాఠశాలల్లో ఆంగ్ల మాద్యమ విద్యాభోదన చేపట్టి పేద విద్యార్థులకు నాణ్యత కలిగిన విద్యను అందించాలన్నారు. రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఐటి పరిశ్రమల శాఖ మంత్రి కేటిఆర్ టీ హబ్ ఏర్పాటు చేశారని, నూతన ఆవిష్కరణలతో పారిశ్రామిక వెత్తలుగా ఎదిగేందుకు అవసరమైన తోడ్పాటును అందిస్తున్నామన్నారు. పేద విద్యార్థులు 10వ తరగతిలో చదువు నిలిపివేయవద్దని తెలంగాణ రాష్ట్ర వచ్చిన అనంతరం సీఎం కేసిఆర్ 1150 రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఇంటర్ విద్యను ప్రవేశపెట్టారని, అదే విధంగా డిగ్రీ, పీజీ, న్యాయ కళాశాలలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. భూపాలపల్లి జిల్లాలో ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి విజ్ఞప్తి మేరకు 7 కేజీబివి పాఠశాలల్లో 14 కోట్ల 78 లక్షలతో, మోడల్ డిగ్రీ కళాశాలను 9 కోట్లతో, డైట్ కళాశాలను 4 కోట్లతో అబివృద్ధి చేస్తామని మంత్రి ప్రకటించారు. అనంతరం భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నూతన మెడికల్ కాలేజి మంజూరు చేసిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఉన్న కస్తూరిబా, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అవసరమైన సదూపాయలను కల్పించుటకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, డీఈఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేళలకు ఎన్నికలకు సై

(మొదటి పేజీ తరువాయి..)

దేశానికి విద్యుత్ వెలుగులు అందించేందుకు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి భూమి గర్భంలోకి దిగి చీకటి సూర్యులు బొగ్గును వెలికి తీస్తున్నారు. ప్రకృతికి విరుద్ధంగా భూగర్భంలోకి దిగిన వారు తిరిగి బయటికి సురక్షితంగా వస్తే హమ్మయ్య అనుకుంటారు కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అందరూ. రోజురోజుకు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా కొత్త కొత్త సాంకేతికతను అందిపుచ్చుకున్నా కానీ సింగరేణిలో తరచూ గని ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. అసలు ఏ గనిలో ప్రమాదం జరిగినా కానీ సంస్థ వ్యాప్తంగా ఉన్న కార్మికులంతా భయాందోళన చెందుతున్నారు.

సైడ్ వాల్ కూలడం, బొగ్గుపెల్లలు మీద పడటం లాంటివి జరిగి కార్మికులకు కాళ్లు, చేతులు విరగడం, తల పగలడం, తీవ్రంగా గాయపడుతుంటారు. గనిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు మాత్రం ఏమీ పట్టించుకోవడం లేదంటూ ఆరోపిస్తున్నారు. అయితే సంస్థ వ్యాప్తంగా రక్షణ వారోత్సవాల పేరుతో కార్మికులకు, ఉద్యోగులకు అవగాహన కల్పించినా కానీ అధికారులు మాత్రం ప్రమాదం జరగకుండా ఆపడం లేదంటూ చెప్తున్నారు. అయితే సేఫ్టీ అధికారులు మాత్రం ఏం చేస్తున్నాంటు ప్రశ్నిస్తున్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 బొగ్గుగనిలో సైడ్ వాల్ కూలి ఇద్దరు కార్మికులు గాయపడిన ఘటన శనివారం జరిగింది. మొదటి షిఫ్టులో కార్మికులు రోజులాగానే శనివారం ఉదయం విధులకు హాజరై గనిలో పనిలో నిమగ్నమై సైడ్ చిప్పింగ్ తొలగించాల్సి ఉంది. పైకప్పుకు వేసిన పాత రూఫ్ బోల్టులు బయటికి వచ్చి కార్మికులకు అడ్డు రావడంతో కార్మికుల సేఫ్టీ కోసం వాటిని తొలగించి వాటి స్థానంలో కొత్తవి బిగిస్తున్నారు. ఇదే క్రమంలో 108 లెవల్ వద్ద 21 డీప్‌లో ఉన్న ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ వద్ద పాత రూఫ్ బోల్టులను వెల్డర్ వినోద్, జనరల్ మజ్దూర్ సంశుద్దీన్ కలిసి తొలగిస్తున్న క్రమంలో ఒక్కసారిగా పై కప్పు కూలింది. ఈ ఘటనలో ఈ ఇద్దరికి గాయాలయ్యాయి. వెల్డర్ వినోద్ ఎడమ కాలు విరుగగా, సంశుద్దీన్ గదవపై బొగ్గు పెల్లలు పడి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం తెలుసుకున్న సేఫ్టీ మేనేజర్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన ఆస్పత్రికి తరలించారు. గాయపడిన కార్మికుల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

### - రక్షణ చర్యలు ఏవి.?

సంస్థ నిర్దేశించిన లక్ష్యాలతో అధికారులు కార్మికులపై ఒత్తిడి పెంచుతునర్నారని, ఈ నేదప్యంలోనే కార్మికులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉత్పత్తి లక్ష్యం అధిగమించే క్రమంలో అధికారులు కార్మికుల సేఫ్టీని గాలికి వదిలేస్తున్నారని, ప్రమాదాలకు పని ఒత్తిడి కారణమని కార్మిక సంఘాలు మండి పడుతున్నారు. ఎప్పుడూ ఉత్పత్తి లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలి, ఇంకా పని సమయం పెంచాలి, ఎవరూ గైర్హాజరు కావొద్దంటూ చెప్పే అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం లేదంటూ చెప్తున్నారు. అయితే వరుస ప్రమాదాలు జరుగుతున్న నేపద్యంలో గని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. కేవలం ఉత్పత్తిపైనే కాకుండా కార్మికుల రక్షణపై కూడా శ్రద్ద చూపాలని కోరుతున్నారు.

## మహబూబాబాద్, ఇల్లందులపై
# అశపడుతున్న కామ్రేడ్లు

(మొదటి పేజీ తరువాయి..)

అందుకు ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో కామ్రేడ్ల ఓట్లుపడకపోతే బోల్తా పడేవాళ్లె. నాగార్జునసాగర్‌లో వాస్తవమైతే వామపక్షాలు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలి. ఎందుకంటే అసలు అక్కడ బిజెపి పార్టీకి ఉనికియే లేదు ప్రదానపోటి కాంగ్రెస్ టిఅర్ఎస్ మద్యనే కాని టిఅర్ఎస్‌కే మద్దతు ఇవ్వడంతో టిఅర్ఎస్ అక్కడ గెలిచింది ఒకవేళ్ల మద్దతు విషయంలో మరోలా ఉంటే కాంగ్రెస్‌కు లాభం జరిగి ఉండేది. బిజెపికి డిపాజిట్ కూడా రాలేదు. టిఅర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడే వామపక్షాలు అంతిమంగా మాత్రం టిఅర్ఎస్ గెలుపుకే సహకరిస్తున్నాయి .దుబ్బాకలో టిఅర్ఎస్‌కు వామపక్షాలు మద్దతు ఇవ్వ కుండా తటస్థంగా ఉండటంతో అక్కడ బిజెపిగెలిచింది .కాంగ్రెస్‌కు డిపాజిట్ కూడా రాలేదు .అట్లనే హుజారాబాద్‌లో బిజెపి గెలవగా కాంగ్రెస్‌కు అక్కడా డిపాజిట్ దక్కలేదు ఇక మునుగోడు విషయంకు వద్దాం అక్కడ ఏవిదంగా నైనా గెలవాలనే పట్టుదలతో ఉన్న కెసిఅర్ కాంగ్రెస్ నేతలు కలవక ముందే వామపక్షనేతలను కలిసి మతతత్వ బిజెపికి వ్యతిరేకంగా తానుపోరాడుతున్నాని మీ సహకారం కావాలని కోరడం వెంటనే వామపక్షాలు మద్దతు ఇవ్వడం కూడా జరిగింది. గతంలో జరిగిన నాగార్జునసాగర్ ఉప ఎన్నిక సమయంలో టిఅర్ఎస్ అడగగ ముందే మద్దతు ఇచ్చారు. అక్కడ కూడా మతతత్వ బిజెపికి వ్యతిరేకంగా కానిఅక్కడ బిజెపి ఊసేలేదు.మునుగోడు వామపక్షాలకు బలమైన కేంద్రం 3సార్లు సిపిఐ గెలిచిన స్థానం దీంతో పదిలమైన ఓటుబ్యాంకు ఉంది .దీనిని గమనించిన కెసిర్ వామపక్షాలను తనవైపు తిప్పుకోవడంలో విజయవంతం కావడం వల్లనే మునుగోడులో విజయం సాదించాడు. ఒక విదంగా ఈ గెలుపు వామపక్షలదే కామ్రేడ్ల మద్దతు లేకపోతే అంత బారిగా ఖర్చుపెట్టినా,15మంది మంత్రులు యంపిలు జడ్‌పిచైర్మన్లు 80మంది ఎమ్మేల్యేలు ఎమ్మేల్సీలు ఇంకా అనేకమంది దాదాపుగా వేలాదిమంది మునుగోడులో ప్రచారం చేసినప్పటికి వామపక్షాల సహకారంతోనే టిఅర్ఎస్ అక్కడ ఊపిరి పీల్చుకుంది. ఒకవేళ్లకామ్రేడ్లు దూరంగా ఉన్నా కాంగ్రెస్‌వైపుగా అడుగులువేసినా టిఅర్ఎస్ బోల్తాపడేది. బిజెపి విజయంసాదించేది ఇక్కడ కూడా కాంగ్రెస్‌కు డిపాజిట్ రాలేదు.దీంతో 2023 ఎన్నికల్లో వామపక్షాలతో సయోద్యకుదుర్చుకుని ఎన్నికలబరిలోకి పోవాలనే సంకల్పంతో ఉండటమే గాక వామపక్షాలకు ఏఏస్థానాలు కావాలో అడగం అమేరకు వామపక్షాలు సిపిఐ,25 స్థానాలు సిపియం 25 స్థానాలలో తమకు ఉన్న బలాబలాలను నివేదిక రూపంలో ఇచ్చినట్లుగా తెలిసింది.అయితే ప్రదానంగా వరంగల్ నల్లగొండ ఖమ్మం కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోనే అదికసీట్లు అడిగే అవకాశంఉంది ఎందుకంటే గతంలో గెలిచిన సీట్లలోనే ఇప్పటికి బలమైన క్యాడర్ కూడా ఉంది.నల్లగొండ జిల్లాలోని దేవరగొండ సిపిఐ గెలుచుకోగా అ ఒక్క ఎమ్మేల్యేను కూడా టిఅర్ఎస్ ఉంచలేదు ప్రలోబాలకు గురిచేసి గుంజుకున్నాడని నాడు సిపిఐఅరోపించిన విషయం విదితమే.ఇప్పుదు బిజెపిని ఎదుర్కోవడం వామపక్షాలసహకారం లేకుండా సాద్యంకాదనేవిషయం కెసిఅర్‌కు బోదపడటంతో వామపక్షాలకు కొన్ని సీట్లు కెటాయించక తప్పనిపరిస్థితి ఏర్పడింది. అంటే టిఅర్ఎస్ కొన్ని స్థానాలను వదులు కోక తప్పదు అయితే వామపక్షాలు కోరే స్థానాలలో మహబూబాబాద్ ఇల్లందు స్థానాలుకూడా ఉన్నాయి .ఇల్లందు నియోజకవర్గంలో బొగ్గుగనులు ఉన్నాయి సిపిఐ సిపియంలు బలంగా ఉన్నాయి.6సార్లు ఎన్‌డి గెలవగా ,3సార్లు సిపిఐ,2సార్లు కాంగ్రెస్ గెలిచింది గెలిచిన వాళ్లను బయపెట్టో లేదా వాళ్లంతటవాళ్లె వెళ్లారో తెలియదుగాని కాంగ్రెస్‌నుండి గెలిచిన ఇద్దరు టిఅర్ఎస్ కండువా కప్పుకున్నారు.ఇకమహబూబాబాద్ నియోజవవర్గంలో వాపక్షాలకుచెప్పుకోదగ్గ ఓటుబ్యాంకు ఉంది 1962,1994లో సిపిఐ అభ్యర్దులు ఇక్కడి నుండి గెలిచారు.వామపక్షాలు కోరుతున్నజాబితాలో మానుకోట కూడా ఉంది .ఇదే సమయంలోటిఅర్ఎష్‌కు కూడా ఈరెండు నియోజకవర్గాలు కొంత తలనొప్పిగానే ఉంది అదేపార్టీలోనే ఉంటూ ఒకరిపై ఒకరురు అరోపణలు ప్రత్యారోపణలు చేసుకుంటూ పార్టీని పల్చపడేటట్లు చేస్తున్నారని ఇరువు అనేక సార్లు అదినాయకత్వంవద్ద పంచాయితీలు చేసినా మార్పుకన్పించడంలేదు.ఇదే సమయంలో కాడ్రేడ్లు ఈ రెండు సీట్లపై మాత్రం అశపడుతున్నారు.

# అసలు గుట్టు రూ.5లక్షలు

పత్రికల్లో కధనాలు వచ్చిన నేపద్యంలో డిసిఓపై బురదజల్లుతున్నారని ఓవర్ ఏక్షన్ చేసిన గిరిజన నేత ఇప్పుడు ఎక్కడున్నారనే ప్రశ్న ఉత్పన్న మౌతున్న నేపద్యంలో దీనిపై ఆదివాసీనేత ప్రభుత్వఉద్యోగి ఏరకంగా స్పందిస్తారనేదే చర్చనీయంశగా మారింది. ఆదివాసీ సొసైటీలను అడ్డంపెట్టుకొని డిసిఓ కార్యాలయంలో సాగుతున్న అవినీతి తంతుపై మావోయిస్టు వదిలిన లేఖాస్త్రం ఏజెన్సీలో చర్చకుదారితీసింది.ఓజిల్లాస్థాయి ఉన్నతాధికారిపై కలెక్షన్ల ఆరోపణలు చేస్తూ మావోలు చేసిన హెచ్చరికల నేపధ్యంలో అధికారయంత్రాంగంలో ఓ రకమైన ఆందోళన రేకెత్తిందనే చెప్పాలి.నిజానికి డిసిఓ కార్యాలయంలో సొసైటీల పేరుతో చోటుచేసుకుంటున్న అక్రమాలను వివరిస్తూ వార్త దినపత్రికలో వస్తున్న వరుస కధనాలపై ఇసుక మాఫియా జీర్ణించుకోలేక పత్రికలపై కూడా వ్యతిరేకప్రచారం జరిగేలా పావులు కదిపిన నేపధ్యంలో ఏకంగా మావోలే డిసిఓ కార్యాలయంలో అవినీతి కలెక్షన్లపై ప్రకటన చేయడం పెద్దదుమారాన్నే లేపుతోంది. ఆదివాసీల మద్యచిచ్చుపెట్టేలా కేవలం పైసలే లక్ష్యంగా దొడ్డిదారిలో చేసిన సొసైటీల వ్యవహారం వెనక ఉన్న నేతల ప్రమేయంపై కూడా లేఖలో ఉండటంతో పార్టీల్లో సైతం అంతర్మధనం మొదలైంది.

### ఏంచేద్దాం...మాఫియా అంతర్మధనం:

మావోల లేఖ నేపధ్యంలో ఆదివాసీ సొసైటీలను అడ్డగోలుగా లాక్కోవాలని చూసే మాఫియాకు ఏంచేయాలో అర్ధంకాని పరిస్దితి నెలకొంది.ఎవరో తెచ్చుకున్న,సర్వే చేయించుకున్న రీచ్‌లను దొడ్డిదారిలో చేయించుకున్న సొసైటీలద్వారా కైవసం చేసుకోవాలనే కుయుక్తులతో ఉన్న మాఫియా ఈలేఖతో వెనక్కి తగ్గుతారా..?లేదా తగ్గేదే లేదు అన్నట్లుగా వ్యవహరిస్తారా..?అనేది ఇక్కడ చర్చనీయాంశంగా మారింది.ములుగుజిల్లాలోని వెంకటాపురం మండలంలో దొడ్డిదారిలో సొసైటీలను చేయించుకున్న ఓ ఆదివాసీ నేత,మాజీ ప్రజాప్రతినిధి,ఓ ఉద్యోగి రీచ్‌లను లాక్కొనే ప్రయత్నంలో గిరిజన సొసైటీల పేరు చెప్పి కాంట్రాక్టర్ల వద్దనుండి భారీగా లాభపడుతూ అమాయక ఆదివాసీలను ప్రలోభాలలో ముంచి పబ్బంగడుపుతున్న నేపద్యంలో మావోల లేఖ వారిని ఆలోచనలో పడేసింది.


భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)

### సొసైటీకి రూ.5లక్షలట:

నిన్న మొన్నటి వరకూ డిసిఓ కార్యాలయంలో ఇసుక సొసైటీచేసినందుకు రూ.2లక్షల నుండి ఆపైనే లంచాలు నడిచేవన్నది ప్రచారంలో ఉంది.అయితే తాజాగా మావోయిస్టులు విడుదలచేసిన లేఖలో ఒక్కో సొసైటాకి రూ.5లక్షలు వసూళ్ళు చేస్తున్నట్లుగా పొందుపర్చడంతో డిసిఓ కార్యాలయంలో అవినీతి ఏస్దాయిలో ఉందో అర్దంచేసుకోవొచ్చు.అలాంటి కార్యాలయంలో అవినీతి పరులపై ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకునే విషయంలో ఉన్నతస్దాయి అధికారి ఉదాశీనంగా ఉండటం నిజంగా విచారకరం.వాస్తవాలు వెలుగులోకి వస్తున్నా అవినీతిపరులపై బ్రతిమాలే దోరణితో వ్యవరిస్తే ప్రజాస్వామ్యంలో నీతికి చోటెక్కఉంటోందనే ప్రశ్నలు వ్యక్తమౌతున్నాయి.జిల్లా కలెక్టర్ ఏసిబి,విజిలెన్స్ అధికారులు డిసిఓ కార్యాలయంపై దృష్టిపెడితే వాస్తవాలు వెలుగులోకి వచ్చేఅవకాశం ఉంటోంది.కాగా మావోల హెచ్చరికల నేపధ్యంలో దొడ్డిదారిలో సొసైటీలు చేయించుకున్న ప్రబుద్దులు పద్దతిమార్చుకుంటారా..?లేదంటే రీచ్‌లను లాక్కొనే ప్రయత్నాలనే కొనసాగిస్తారా..?అనేది వేచిచూడాల్సి ందే.

### కొంతకాలం డిసిఓ కార్యాలయంకకు దూరంగా ఉందాం..

ఇసుకసొసైటీల పేరుతో డిసిఓ కార్యాలయంలో రూ.5లక్షలు తీసుకుంటున్నారని ఏకంగా ఆశాఖ జిల్లాస్దాయి అధికారికే వ్యతిరేకంగా మావోలు లేఖను విడుదల చేసిన నేపధ్యంలో డిసిఓ కార్యాలంద్వారా దొడ్డిదారిలో సొసైటీలను చేయించుకున్న ప్రబుద్దులు అత్యవసరంగా సమావేశం అయ్యారట.ఆదివాసీ నాయకుడు,మాజీ ప్రజాప్రతినిధి,ఓ ఉద్యోగి లేఖ వచ్చిన తర్వాత మనం ఎలాగూ సొసైటీలు చేయించేసుకున్నాం....కొద్ది రోజులు డిసిఓ కార్యాలయంకు వెల్లకుండా ఉండటమే మంచిదనే నిర్ణయానికి వచ్చినట్లుగా సమాచారం.ఒకవేళ డిసిఓ కార్యాలయంనుండి పిలుపు వచ్చినా తప్పించుకోవాలను కుంటున్నారట.సొసైటీల్లో అక్రమాలపై మీడియాలో కధనాలు వస్తే డిసిఓకు అనుకూలంగా మాట్లాడిన వీరు మావోల లేఖపై మౌనంగా ఉండేందుకు మొగ్గుచూపడం విశేషం.

## ఆలయ వంటశాల గదిని ప్రారంభించిన ఎమ్మెల్యే

*నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



పట్టణంలోని శ్రీదర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో సేవా ట్రస్టు చైర్మన్ శింగిరికొండ మాధవవంకర్‌గుప్తా ఆధ్వర ্যయలో మండల పూజా మహోత్సవం 18వ రోజు కొనసాగుతుండగా నూతనంగా ఏర్పడిన వంటశాల గదిని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభోత్సవం చేసినందుకు అన్నదాతలు చైర్మన్‌ను అభినందిస్తూ పడిపూజ మహోత్సవంలో గొప్పదాతగా మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, రాజ్యలక్ష్మి దంపతులు పాల్గొని మాలాధార స్వాములకు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందితో పాటు గుమస్తా దేశిరాము, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు సోలర్‌లైట్ల పంపిణి

*నెక్కొండ, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దకోర్పోలు గ్రామంలో కస్తూరాబా పాఠశాలలోని 196 మంది విద్యార్థినీలకు నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో ఉచిత సోలర్ లైట్లు గ్రామ సర్పంచ్ మైబుపాషా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్‌వో సునీత, ఉపాధ్యాయ బృందం, విజయ, సునీత, జ్యోష్ణ, అనిత, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐకెఎంఎస్ సమావేశాలను జయప్రదం చేయండి

*దంతాలపల్లి, డిసెంబర్ 03, ప్రభాతవార్త*



ఈ నెల 14న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం జనరల్ కౌన్సిలింగ్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా సహాయ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రైతు పంట పండించి అమ్ముకోవడానికి పోతే దళారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో రైతు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు భారీగా ధరలు పెంచి ప్రైవేట్ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు ఏరకొండ ఉప్పలయ్య, కోశాధికారి శ్రీనివాస్, యాకయ్య, రాములు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి విక్రయిస్తే తూకంలో మోసాలు

*దుగ్గొండి, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



రైతులు ఆరుకాలం కష్టపడి పిండించిన సరుకులను దూర ప్రాంతాలకు వెళ్లి విక్రయిస్తే తూకంలో మోసాలు జరుగుతాయని ఎంపిటిసి మామునూరి సుమన్ అన్నారు. మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో శనివారం తేజశ్రీ గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యంను దూర ప్రాంతాలకు వెళ్లి సరుకును అమ్మితే రవాణా ఖర్చులు ఎక్కువ అవుతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మద్దతు ధర ఏ గ్రేడ్‌కు రూపాయలు 2060 సీ గ్రేడ్‌కు రూ. 2040 ధర కల్పిస్తుందన్నారు. రైతులకు 72గంటలకు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజబాబు, ఏపిఎం రాజ్‌కుమార్, సీసీ సంధ్యారాణి, వార్డు సభ్యులు, వీవో పాలకవర్గ సభ్యులు రాణి, కేదారేశ్వరి, కవిత, వీవోఏ అరుణ, బుక్‌కీపర్ రవీందర్, మహిళలు రైతులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో ధ్వజస్థంబం పున:ప్రతిష్ట

*కేసముద్రం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



కేసముద్రం విలేజీ లోని శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి ఆలయంలో ధ్వజ స్దంబం పున:ప్ర తిష్ట, గ్రామ దేవత బొడ్రాయి, ముత్యాలమ్మ దేవత ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంను అంగరంగ వైభోవంగా వేద పండితులచే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్,డాక్టర్ సీతామహాలక్ష్మి దంపతులు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో జరుగుతున్న ఈ మహోన్నత మహాయజ్ఞంలాంటి పుణ్య కార్యక్రమంలో పాల్గొనడానికి తండోపతండాలుగా విచ్చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యనమల ప్రభాకర్, జడ్పిటీసి రావుల శ్రీనాధ్‌రెడ్డి, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు సట్ల వెంకన్న, వార్డు సభ్యులు రడం శ్రీను, కుముటం శ్రీనివాస్, పొలెపల్లి నెహ్రూనాయక్, సట్ల శ్రీనివాస్, కొమ్ము రాహుల్, ఊకంటి యాకుబ్‌రెడ్డి, గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాలో జమకాని కరువు పని డబ్బులు

*నడికూడ,ప్రభాతవార్త:*

ఉపాది హామి పథకంలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న నిరుపేదలకు ప్రభుత్వం ఉపాది కల్పించి చేసిన పనికి వేతన డబ్బులు వారి ఖాతాలకు జమ చేయడం జరుగుతుంది.కాని మండలంలోని గ్రామాల్లో పలువురు చేసిన ఉపాది హామి పనులకు సంబందించి డబ్బులు వారి ఖాతాలో జమ కావడం లేదని తెలుపుతున్నారు.అయితే గత నెలలోనే ఉపాది కూలీలకు వారి ఖాతాలకు జమ కాగా కొంత మందికి మాత్రం ఇంకా జమ కాలేదని అంటున్నారు.జమ కాని వారు మండల ఆఫీసులో అడగితే లబ్దిదారుకు సంబందించి ఎలాంటి పేమెంట్ పెండింగ్‌లో లేనట్టుగా చెబుతున్నారని తెలుపుతున్నారు.ఈ విషయంపై నడికూడ ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ వివరణ కోరగా గత సెప్టెంబర్ లోనే ఉపాది హామి కూలీల పేమెంట్‌లు జరిగాయని తెలిపారు.రాని వారు ఒక సారి వారి బ్యాంక్ అకౌంట్‌లను చెక్ చేసుకోవాలని కోరారు.

## ఆల్ ఇండియా యూనివర్శిటీ పోటీలకు దేవరకొండ ప్రభాదాస్

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 3 ప్రభాతవార్త :*

కేయూ ఆధ్వర్యంలో వరంగల్ జెఎన్‌ఎస్ స్టేడియంలో జరిగిన బాక్సింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆరోసారి ఆల్ ఇండియా యూనివర్శిటీ పోటీలకు దేవరకొండ ప్రభుదాస్ సెలెక్ట్ కావడం జరిగింది. తనకు సహకరించిన గురువుకి, అలాగే స్నేహితులకు అలాగే వరంగల్ బాక్సింగ్ అసోసియేషన్ గురువులకు తాను ఎల్లప్పుడు రుణపడి ఉంటానని తెలియచేశారు. ఈ యొక్క ఆల్ ఇండియా యూనివర్శిటీ పోటీలు రోతక్‌లోజరగున్నాయని దానిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చి హన్మకొండ జిల్లాకు తెలంగాణ ప్రాంతానికి మంచిపేరు తీసుకవస్తానని తెలియచేశారు.

# నేరాలు-దారుణాలు

## నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్‌ఫండ్: ఎమ్మెల్యే పెద్ది

*నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్‌ఫండ్ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో పంపిణి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది నియోజకవర్గ వ్యాప్తంగా 17మంది లబ్ధిదారులకు 25లక్షల 50వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి చేపట్టారు. ప్రమాధవవాత్తు మరణించిన 8మంది రైతు కుటుంబాలకు రూ.40లక్షల విలువైన రైతుబీమా చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని ఎంతో మంది నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ వరంలా మారిందని ఆరోగ్యశ్రీ పథకం క్రింద వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ఎల్‌వోసీ ద్వారా వైద్యం చేసుకోవచ్చన్నారు. తెల్ల రేషన్‌కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేదవారు సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా లబ్ధి పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అద్యక్షులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, పార్టీ ముఖ్య నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి సర్వే చేయాలి

*దుగ్గొండి, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయాలని నర్సంపేట ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తొగర్రాయి, మండల కేంద్రం మల్లంపల్లి గ్రామాల్లో శనివారం బీఎల్‌వోల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరు నమోదు చేయించుకునే విధంగా చేయాలన్నారు. అర్హులైన వారు ఓటు హక్కును నమోదు తప్పకుండా చేయించుకోవాలన్నారు. బీఎల్‌వోలు మరణించిన ఊరు నుండి వెళ్లిపోయిన వివాహం అయిన వారిని తొలగించాలన్నారు. అనంతరం బీఎల్‌వోలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో సంపత్‌కుమార్, ఆర్ఐ ఆనంద కుమార్, సీనియర్ అసిస్టెంట్ బాలాజీ, రాజు, బీఎల్‌వోలు దాసరి సారంగం, గై.నాగరాజు, నల్లబెల్లి సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను నిరోదించాలి

*పర్వతగిరి, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



బాల్యవివాహాల నిరోధక చట్టం 2006పైన అవగామన కల్పించడం జరిగింది. చైల్డ్‌లైన్ మండలం ఇంచార్జి రమేష్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీకి కన్వీనర్లు అంగన్వాడీ టీచర్లు, కావున బాలల హక్కులను రక్షించాలని కోరారు. బాలలకు నాలుగు రకాల హక్కులు కలవని అన్నారు. 0 నుండి 18 సంవత్సరాలలోపు బాలబాలికలకు ఆదప సమయంలో చైల్డ్‌హెల్ప్ లైన్ 1098 రక్షక కవచంలా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్పెక్టర్ పరిధిలోని గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.




## విశ్వబ్రాహ్మణులకు విశ్వకర్మ బంధు వర్తింప చేయాలి

*పర్వతగిరి, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



విశ్వ బ్రాహ్మణులు సమాజంలో ఆర్థికంగా అట్టడుగు స్థానంలో ఉన్నారని వారికి విశ్వకర్మ బంధు వర్తింపజేసి ఆదుకోవాలని జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు బండ్లోజు నరసింహాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని చింత నెకొ ఒకడ గ్రామంలో విశ్వబ్రహ్మణ ముద్దుబిడ్డ, మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా ఒస్మరణ దినం జరిపారు. ఈ సందర్భంగా శ్రీకాంతచారిని స్మరిస్తూ నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధించడంలో శ్రీకాంతచారి ఆత్మబలిదానం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు చొల్లేటి వీరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధర్మోజు దేవేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన సివిల్ జడ్జి

*పర్వతగిరి, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

పాఠశాలలోని విద్యార్థులు తమ సమస్యలను జడ్జికి విన్నవించుకోవడం జరిగింది లైవ్‌లో ప్రత్యక్షంగా అన్నంలో పురుగులను విద్యార్థులు చూపించడం జరిగింది. కిచెన్ రూమ్లో వంటలను జడ్జి పరిశీలించారు. వంట తీరుపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల సమక్షంలో కూర్చొని సమస్యలను లిఖిత పూర్వకంగా రాసుకున్నారు. కలెక్టర్‌ను ఫోన్‌లో స ంప్రదించి పాఠశాలలోని సమస్యలను వివరించారు. అందుకు స్పందించిన కలెక్టర్ త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు.

## టిఆర్ఎస్ బూత్ కమిటీ నియామకం

*రాయపర్తి, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాలమ ఏరకు రాయపర్తి మండలం బురహాన్‌పల్లి గ్రామంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి కుమారస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ పార్టీ ఇంచార్జి ఎండి నయీమ్ ఆధ్వర్యంలో బూత్ కమిటీలు(150 ఓటర్లకు ముగ్గురు ఇంచార్జిలు) నియమించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సూదుల దేవేందర్, ఎంపిటిసీ బిజ్జల సంధ్య సోమన్న, మార్గం సారంగం, మాజీ సర ్పంచ్ గొల్లపల్లి రమేష్, ఉపసర్పంచ్, పార్టీ ముఖ్య నాయకులు గుంటపల్లి కిషన్, వార్డు మెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఉషాదయకర్‌రావు

*రాయపర్తి, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

రాయపర్తి మండలం బంధన్‌పల్లి గ్రామంలో తెరాస గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలుకపల్లి రమేష్ సోదరుని కుమారుడు దినేష్ దివ్యల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు ఆశీర్వదించారు.

## వైకల్యం శరీరానికే కానీ, శక్తి సామర్థ్యాలకు కాదు

*రాయపర్తి, డిసెంబర్ 3, ప్రభాతవార్త*




అంగవైకల్యం శరీరానికే కానీ, శక్తి సామార్థ్యాలకు కాదని తెలంగాణ ఎకనామిక్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైరి సుధాకర్ అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకుడు పి. శ్రీనివాస్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల జనాభా నిష్పత్తి ప్రకారం కొన్ని నియోజకవర్గాల్లో స్థానాలను, చట్ట సభలలో వికలాంగుల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులకు అవకాశం కల్పించాలని కోరారు. అంతేకాకుండా వికలాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే వికలాంగుల బందు ప్రకటించాలని అన్నారు. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వికలాంగులను గౌరవించి సన్మానించాలన్నారు. వివిధ సంస్థలలో వికలాంగులను నామినేటెడ్ పోస్టులతో నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎర్రబెల్లి గీత, అధ్యాపకులు నవీన్‌కుమార్, ప్రభాకర్, ఉపేంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫేయిర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అరూరి

*రాయపర్తి, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని అన్నారు. అందులో భాగంగానే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ప్రముఖ ఎన్ఐటి, ఐఐటి వంటి విద్య సంస్థలలో అనేక మంది విద్యార్థులు సీట్లు సాధించడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.గోపి, జిల్లా విద్యశాఖాధికారి వాసంతి, జిల్లా డీసీఈబీ సెక్రటరి గారే కృష్ణమూర్తి, అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపిలో పలువురి చేరిక

*చెన్నారావుపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త*




మండలంలోని కోనాపురం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ మేరకు మండల ఇన్‌చార్జి గటిక అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. చేరిన వారిలో రాకేష్, మహేందర్, నవీన్, రాజ్‌కుమార్, దేవేందర్, నాగరాజు, కరుణాకర్, అనిల్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎలాంటి విభేదాలు ఉన్నా పక్కనపెట్టి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రధాని నరేంద్రమోడి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపిలోకి వలసలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు, పార్లమెంట్ కో కన్వీనర్ జాటోతు సంతోష్‌నాయక్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెంచాల సతీష్, యువమోర్చ మండల అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్ పాల్గొన్నారు.

## భూసార పరీక్షా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

*నల్లబెల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



ఈ నెల 5న ప్రపంచ భూసార పరీక్షా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల రైతులు పాల్గొని విజయవంతం చేయాలని మండల వ్యవసాయాధికారి ఆర్. పరమేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ బూసార పరీక్షా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే భూసార పరీక్షల దినోత్సవంలో భాగంగా మండలంలోని నల్లబెల్లి, కన్నారావుపేట, ముచ్చింపుల, రాంపూర్, నారక్కపేట రైతు వేదికలలో ఉదయం పది గంటలకు భూసార పరీక్షా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## కబడ్డీ పోటీలలో ఆశ్రమ పాఠశాల బాలికల ప్రతిభ

*నల్లబెల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

భద్రాచాలం జిల్లా కిన్నెరసానిలో జరిగిన జాతీయ బాలికల కబడ్డీ క్రీడలలో మండలంలోని మూడు చెక్కులపల్లి గ్రామానికి చెందిన గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సాంబయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమంలో భాగంగా 17 సంవత్సరాల విభాగంలో జీ. సంధ్య వెండి మెడల్ సాధించగా 14 సంవత్సరాల విభాగంలో బి.నాగేశ్వరి, జె.శిరీష కాంస్య సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పీడీ దేవేందర్, అజ్మీర తిరుపతి, వార్డెన్ జె.వీరమ్మతో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# వైఎస్ షర్మిల ఏ రాష్ట్రంలో ఓటేసి ఏ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



క్రితంసారి జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ షర్మిల ఏ రాష్ట్రంలో ఓటు వేశారు. వారు ఏ రాష్ట్రంలో ఓటేసి ఏ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికే సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును ఆంధ్రప్రదేశ్‌లోని పులివెందుల నుండి వినియోగించుకున్న మీరు తెలంగాణ బిడ్డ ఎలా అవుతారో సమాదానం చెప్పాలన్నారు. కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో బ్రహ్మాండంగా పాలన జరుగుతుందన్నారు. తెలంగాణలో రాజన్న రాజ్యం రావాలని మీరు అన్నారు కానీ రాజన్న రాజ్యము కూల్చి మేము తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామన్నారు. తెలంగాణ పాలనకు ఒక తెలంగాణ వాడు మాత్రమే పరిపాలన చేయాలి. తెలంగాణలోని అన్ని పార్టీలకు నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను, పార్టీల మధ్య రాజకీయామైన విభేదాలు ఉండోచ్చు కానీ తెలంగాణలో మాత్రం తెలంగాణ వాళ్ల మాత్రమే పరిపాలన చేయాలి ఇకనైనా మీరు తెలంగాణ ప్రాంత సమస్యల గురించి గానీ ఆంధ్రప్రదేష్ నుంచి తెలంగాణకు రావలసిన నిధుల గురించి మాట్లాడండి తెలంగాణను ఇబ్బంది పెడుతున్న కేంద్ర ప్రభుత్వము విభజనల హామీల గురించి మాడ్డాండి అన్నారు. ఏపీ తెలంగాణ మధ్యలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు, ఏపీ ప్రభుత్వం తెలంగాణ వాటాలపై కొర్రీలు పెడుతుంటే మీ అన్న ఏపీ ప్రభుత్వాన్ని నిలదీయగలరా అన్నారు. వ్యక్తిగత విమర్శలు, దుర్భాశలు మాట్లాడకుండా ఈ అంశాలపై మీ వైఖరేంటే స్పష్టం చేయాలన్నారు.

## యూనివర్శిటీ ఇచ్చే సహకారాన్ని అందుకోండి

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 3 ప్రభాతవార్త :*



యూనివర్శిటీ ఇచ్చే సహకారాన్ని అందుకోండి అని కేయూ స్టూడెంట్స్ వెల్ఫేర్‌సెంటర్ సంచాలకులు ఆచార్య కనకరత్నం అన్నారు. శనివారం విశ్వవిద్యాలయ ఆచర్యా వెంకట్రామయ్య సెమినార్ హాల్‌లో సెంటర్ ఆధ్వర్యంలో పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుల్ కొలువల కొరకు అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల 40రోజుల ఉచిత శిక్షణ ముగింపు సమావేశంలో శారీరక ధృడపరీక్షలు అవగాహన కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శిని డాక్టర్ టి.సవితా జ్యోత్స్న, వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భాసనకర్‌తో కలిసి పాల్గొన్నారు. విశ్వవిద్యాలయంలో చదువుకొనుచున్న, చదువుపూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చినట్లు ఈ కార్యక్రమానికి వీసీ ఆచార్య తాటికొండ రమేష్ పూర్తి సహకారం అందిస్తున్నారని ఆచార్య కనకరత్నం తెలిపారు. మొత్తం 90మంది పురుష అభ్యర్థులు, 30మంది మహిళా అభ్యర్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*శాయంపేట, డిసెంబరు 3 ప్రభాతవార్త :*



శాయంపేట మండలకేంద్రంలో శనివారం వ్యవసాయ మార్కెట్‌యందు ఏర్పాటు చేసిన ఐకేపీ వర్షాకాలం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మారపల్లి నందం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గండ్ర దంపతుల ఆదేశాల ఏరకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు వరిధాన్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవద్దని, ప్రభుత్వం రైతుల మేలుకొరకుగ్రామాలలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గాజె రాజేందర్, మారపల్లి మోహన్, దైనంపల్లి కరన్‌బాబు, దైనంపల్లి పాపయ్య, సామల నాగరాజు, మారపల్లి చిరంజీవి, ఏపీఎం శ్రీధర్‌రెడినడ, ఏఈవో స్టెల్లా, సీసీ హేమలత, అంబేద్కర్ వీవో సంఘం సభ్యులు మారపల్లి కళ్యాణి, రజిత, స్వరూప, రమ, వసంత, రైతులు పాల్గొన్నారు.

## లేడిస్ హాస్టల్ సంఘటనపై స్పందించిన జిల్లా అధికార యంత్రాంగం

**- కలెక్టర్ ఆదేశాలతో పరిశీలన**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



గత మూడు రోజులుగా వివిధ మాధ్యమాలలో వచ్చిన న్యాయ విద్యార్థిపై జరిగిన సంఘటన గురించి పూర్వపరాలను తెలుసుకొనుటకు జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు స్పందించి అధికార బృందానికి సూచన చేయగా శనివారం రోజున జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వాసుచంద్ర హన్మకొండ తహసీల్దార్ జి.రాజ్‌కుమార్, జిల్లా సంక్షేమ అదికారి సబిత, సఖిత వన్ స్టాప్ సెంటర్ అడ్మీన్ హైమావతి, స్వచ ఒద సంస్థ ప్రతినిధి డాక్టర్ అనితారెడ్డి, బృందంతో కలిసి బాలసముద్రంలోని శివశంకర్ లేడీస్ హాస్టల్‌ను చుట్టు పక్కల వారిని పలు విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. కాగా ప్రధాన నిందితులైన శివ, విజయ్‌కుమార్ తదితరులుపాల్గొన్నారు.

## కుల వృత్తులను ప్రోత్సహించాలి

*భూపాలపల్లి, డిసెంబర్ 03, ప్రభాతవార్త*



అంతరించిపోతున్న కుల వృత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం మనందరిపై ఉందని పట్టణంలోని ఎస్ఆర్ డిజి పాఠశాల ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్‌కుమార్ అన్నారు. పాఠశాల ఆవరణలో శనివారం వివిధ కుల వృత్తులకు సంబందించిన స్టాల్స్‌ను విద్యార్థులు ఏర్పాటు చేయగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ కాలంలో ఉన్న సాంప్రదాయాలు ముందు తరాలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో పాఠశాల ఆవరణలో వ్యవసాయ, వైద్య రంగాలతో పాటు కుల వృత్తులకు సంబందించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా పలువురిని ఆకట్టుకున్నాయన్నారు. 80కి పైగా స్టాల్స్‌ను విద్యార్థుల విచిత్ర వేషదారణలో ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ స్టాల్స్ ద్వారా అంతరించిపోతున్న కుల వృత్తులను నెమరువేసేందుకు అవకాశం కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంకు మిస్టర్ తెలంగాణ బాడీ బిల్డర్ సుంకరి శ్రీనివాస్‌రెడ్డితో పాటు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.




## మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతచారి

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతచారి అని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి అధ్యాపకుడు డాక్టర్ చిర్ర రాజు అభిప్రాయబడినారు. శ్రీకాంతాచారి 13వ వర్ధంతిని పురస్కరించుకొని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్, బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సంస్మరణ సభలో పాల్గొని వారు మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో తొలిదశ ఉద్యమంలో అమరులైన వీరుల ఆత్మబలిదానాల సాక్షిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. 24 సంవత్సరాల వయస్సులోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం శ్రీకాంతచారి చేసిన త్యాగము వృదా కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకులు డాక్టర్ వాసు, డాక్టర్ సతీష్, డాక్టర్ సంజీవ్, డాక్టర్ సదానందం విద్యార్థి నాయకులు, మదన్‌బోస్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ సమావేశంలో కేయూ వీసీ

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 3 ప్రభాతవార్త :*



నేడు తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి, తెలంగాణ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ చైర్మన్ డాక్టర్ బి.జనార్ధన్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వ విద్యాలయ వైస్‌ఛాన్సలర్‌లు, రిజిస్ట్రార్‌లతో నిర్వహించిన ఆన్‌లైన్ సమావేశంలో విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌నుంచి కేయూ వీసీ ఆచార్య టి.రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. గ్రూప్ 4 రిక్రూట్‌మెంట్ నేపథ్యంలో ఈ సమావేశంలో పాల్గొనడం జరిగిందని ఈ సమావేశంలో వివిధ విశ్వవిద్యాలయాలకు సంబందించిన రోస్టర్ పాయింట్‌లు, పరీక్షల ఫలితాల వెల్లడి, ఈమధ్యకాలంలో విడుదలైన ఎస్టీ రిజర్వేషన్‌జీవోలు, ఈడబ్ల్యుఎస్, క్యారీఫార్మర్డ్ రోస్టర్స్ ఇతర జీవోల పరిగణన తదితర అంశాలు చర్చించారు. ఈ సమావేశంలో సహాయ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్‌బాబు, మహమ్మద్ హబీబుద్దిన్‌లు, వెబ్‌సైట్ ఇన్‌చార్జి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంచాల సదానందం కూడా వీసీ, రిజిస్ట్రార్‌లతో ఉన్నారు.

## సాయినాదుని దర్శించుకున్న గండ్ర జ్యోతి

*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 03, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా 8వ వార్షి కోత్సవంను పురస్కరించుకొని సాయి నాధున్ని జిల్లా బిఆర్ఎస్ అద్యక్షురాలు, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి శనివారం దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గోన్నారు.

# ఘనంగా శ్రీకాంతచారి వర్ధంతి వేడుకలు



**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**
కాసోజు శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా బాలాజీ జూనియర్ కళాశాల యందు శ్రీకాంతచారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం బొట్ల నరేష్ బిట్స్ కాలేజీ ఏవో సురేష్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతచారి అని అన్నారు. ఆయన అమరత్వంలో తెలంగాణ రాష్ట్ర సాధనకై ముందడుగు వేసిన తొలి విద్యార్థి శ్రీకాంతచారి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంపత్‌రెడ్డి, సంతోష్, శివకుమార్, శ్రీకాంత్, వినయ్‌కుమార్, రమేష్, సందీప్, కిషన్, నవీన్, రాజ్‌కుమార్, చిట్టిబాబు, శ్రీపాల్, తరుణ , సాయిబాబా, అశ్విన్, నవీన్, రాజ్‌పవన్, వినయ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో....
తెలంగాణ ఏర్పాటు మలిదశ ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన శ్రీకాంతచారి వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనగారిన ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పరికి కోర్నెల్, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు సాంబయ్యలు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు నిలువుటద్దం శ్రీకాంతచారి అని తన ప్రాణం పోతేనే తెలంగాణ వస్తుందేమో నని ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు శ్రీకాంతచారి అని వారు పేర్కొన్నారు. ముందుగా శ్రీకాంతచారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, మాజీ పిఏసిఎస్ సభ్యుడు నల్ల శ్రీనివాస్‌గౌడ్, సామాజిక వేత్త గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్తా, మలిదశ ఉద్యమకారుడు ఆకుల సాంబరావు, మోహన్‌రావు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో....
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలని శ్రీకాంతచారి ఆత్మబలిదానం చేసుకున్నారని ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం శ్రీకాంతచారి 13వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా కాసోజు శ్రీకాంతచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 సంవత్సరాల క్రితం తెలంగాణ ఉద్యమ గమనాన్ని మార్చిన దినమని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా సబ్బండ వర్గాలను ఏర్పాటు చేసిన దినమని అన్నారు. డిసెంబర్ 3న తెలంగాణ చరిత్రలో రక్తక్షరాలతో రచించబడ్డ దినమని మలిదశ ఉద్యమంలో శ్రీకాంతచారి తనను తాను అగ్నికి ఆహుతి చేసుకుంటూ జై తెలంగాణ అని నినాదమిస్తూ శ్రీకాంతచారి ఆత్మబలిదానం చేసుకొని అమరుడైన దినమని ఆత్మ బలిదానాలే తెలంగాణ రాష్ట్ర ఉద్యమ పోరాటాలుగా మారిన దినమని ఇది ఏ తెలంగాణ బిడ్డ మరువకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రాజు, సుకుమార్, సురేష్, కోటి, కిరణ్, రమేష్, బషీర్, దేవేందర్, సుభాష్, కర్ణాకర్, కృష్ణమూర్తి, సంతోష్, సునిత, అనిత, ప్రేమలతలు పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ్‌పై సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటుపై మోకుదెబ్బ హర్షం



**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**
తెలంగాణ తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం హర్షణీయమని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ పొలిట్ బ్యూరో సభ్యులు అనంతుల రమేష్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా పాపన్న (పాఖాలా) సెంటర్‌లోని పాపన్నగౌడ్ విగ్రహానికి రమేష్‌గౌడ్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వర్ధంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటు కోసం సీఎంకేసిఆర్ జీవో జారీ చేయడం యావత్తు గౌడ కులస్తులు హర్షించే విషయం అని రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని గౌడ సంఘాలు, ప్రజా సంఘాల పోరాటం ఫలితంగా ప్రభుత్వం స్పందించి స్థల సేకరణ చేయాలనీ ఆదేశాలు జారీ చేయడం శుభ పరిణామమన్నారు. ట్యాంక్ బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిన అంబ్కారి శాఖ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్‌కు రమేష్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంప రాజేశ్వర్‌గౌడ్, గౌరవ అధ్యక్షులు గోడిశాల సదానందంగౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దెల సాంబయ్యగౌడ్, గౌరవ సలహాదారులు మాచర్ల ఐలమల్లుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లుగౌడ్, జిల్లా యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్‌గౌడ్, జిల్లా కార్యదర్శి శీలం వీరన్నగౌడ్, తాళ్లపెల్లి చంద్రమౌళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షురాలికి ఉత్తమ అవార్డు



**చెన్నారావుపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**
తెలంగాణ వికలాంగుల సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అయిన చెన్నారావుపేట గ్రామానికి చెందిన పుప్పాల రజిత ఉత్తమ అవార్డుకు ఎంపికైంది. రజిత స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో అకౌంటెంట్‌గా పనిచేస్తూ, వికలాంగుల సంక్షేమ సంఘంలో జిల్లా బాధ్యురాలుగా ఉండి వికలాంగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తోంది. ఈ మేరకు ఆమె సేవలను గుర్తించిన ప్రభుత్వం శనివారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్, డీఆర్‌డీఏ పీడీ, ఏపిడి, సిపిఎఫ్‌ల చేతుల మీదుగా సన్మానం పొంది ప్రశంస పత్రాన్ని అందుకుంది. కాగా జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు రావడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేసి వారికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో వికలాంగుల సంక్షేమానికి తనవంతు కృషి ఉంటుందని పేర్కొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం అధ్యక్షులుగా విజేందర్



**నల్లబెల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త**
నల్లబెల్లి మండలంలోని నందిగామ, రేలకుంట గ్రామాల సమాచార హక్కు రక్షణ చట్టం అధ్యక్షుడిగా హింగోలి విజేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఆ సంఘం నియోజకవర్గ ప్రెసిడెంట్ హింగోలి అశోక్‌రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమాచార రక్షణ చట్టం 2005 ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చెట్టబోయిన విద్యాసాగర్ ఆదేశాల మేరకు విజేందర్‌ను నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో నియమించిన సమాచార రక్షణ చట్టం బాధ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు తనపై నమ్మకంతో అవకాశం కల్పించినందుకు గాను సమాచార హక్కు రక్షణ చట్టానికి సంబంధించిన కార్యక్రమాలలో ప్రజలకు తనవంతు సహాయాన్ని అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుధాకర్, యూత్ కన్వీనర్ వద్దె సతీష్,మండల యూత్ అధ్యక్షుడు నరేష్, కళ్యాణ్, రాజు పాల్గొన్నారు.

## సైన్స్‌ఫేర్‌కు తరలిన సిద్దార్థ విద్యార్థులు



**చెన్నారావుపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**
చెన్నారావుపేటలోని సిద్ధార్థ గురుకుల విద్యార్థులు జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌కు తరలివెళ్లారు. వర్ధన్నపేట పట్టణంలోని ఆల్ఫోర్స్ హైస్కూల్‌లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందుకు గాను గైడ్ ఉపాధ్యాయులు విష్ణు, గణేష్, వేణు, కృష్ణమోహన్, తదితరుల ఆధ్వర్యంలో విద్యార్థులు పలు ఎగ్జిబిట్‌లను రూపొందించారు. వారందరిని స్థానిక గురుకులం కరస్పాండెంట్ కందిగోపాల్‌రెడ్డి సైన్స్ ఫేర్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు ఎంతో ప్రతిభ కలవారన్నారు. పోటీల్లో సత్తాచాటి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**
ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కేక్ కట్ చేసి వికలాంగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో దివ్యాంగుల శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖతో కలిపి ఉండేది కాగా... వీరికి మరింత ఎక్కువ స్థాయిలో త్వరితగతిన సేవలందించాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ శాఖను దివ్యాంగుల సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖగా పేరు మారుస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జీవో విడుదల చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు నూకల కృష్ణమూర్తి, ఆబోతు రాజు, పుప్పాల రజిత, కోగంటి ప్రభాకర్, బండారు శైలజ, రామగిరి రజిత, లింగాల శంకర్, మర్రి స్వామి, ప్రదీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో....
అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గతంలో స్త్రీ సం క్షేమ శాఖతో కలిసి ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖను ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేకీకరించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఈ ప్రత్యేకశాఖను ఏర్పాటు చేయడం శుభదాయకరమన్నారు. అనంతరం మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కాసర్ల సాంబరెడ్డి, ఈదునూరి విజయ్‌కుమార్, చెంచు కుమారస్వామి, అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పరికి కోర్నెల్, ఉద్యమ పోరుబిడ్డల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల సాంబరావు తదితరులు పాల్గొన్నారు.




# అమ్మిన భూముల జోలికిపోవడం లేదు

**రైతులను ఇబ్బందులకు గురిచేయడం లేదు**

**అవి మా తాతా సంపాదించిన భూములు**

**రామకిష్టాపురంలో బహిరంగ విచారణకు సిద్ధం**

**మహ్మద్ గఫూర్ మనవడు ఎమ్డీ. యాకుబ్ పాషా**

*వెంకటాపూర్, డిసెంబర్ 3, (ప్రభాతవార్త) :*

మా తాత మహ్మద్ గఫూర్ రైతులకు అమ్మిన భూముల జోలికి పోవడం లేదని, చట్టపరంగా ఉన్న మా భూములను చదును చేసుకుంటుంటే అడ్డుకుంటున్నారని మహ్మద్ యాకుబ్ పాషా తెలిపారు. వార్త దినపత్రికలో ఈ నెల 3 వ తేదీన రామకిష్టాపూర్ రైతుల సమస్య పై వచ్చిన కథనంపై ఆయన స్పందించారు. ఈ విషయంపై యాకుబ్ పాషా తన వివరణను ప్రభాతవార్తకు తెలియజేశారు. మా తాత మహ్మద్ గఫూర్ సుమారు 70 ఏళ్ల క్రితం భూములను కొనుగోలు చేశారని, ఆ రోజుల్లో మా తాత, మా నాన్న అందరు రామకిష్టాపూర్ గ్రామంలోనే ఉండేవారని, అప్పటి పరిస్థితుల దృష్ట్యా గ్రామం విడిచి వెళ్లారని తెలిపారు. అయితే ఆ రోజుల్లో తాత ఐదుగురు వ్యక్తులకు 3 ఎకరాల భూమిని అమ్మారని తెలిపారు. 288 సర్వే నెంబర్‌తో పాటు 287, 289 సర్వే నెంబర్లలో ఇంకా భూమి ఉందని అన్నారు. దానికి సంబంధించి ఎంసీ ఫీజు కట్టి 15 మందికి నోటీసులు ఇచ్చామని, సర్వేయర్‌తో హద్దు రాళ్లు ఏర్పాటు చేసు కున్నామని తెలిపారు. మేము అమ్మగా మిగి లిన భూమిని కాస్తు చేయకుండా అలాగే ఉందని, ప్రస్తుతం తా ము ఆ భూమిని సాగు చేసుకునేందుకు 3 నెలలుగా భూమిని చదును చేసుకుంటూ హద్దు రాళ్ళు ఏర్పాటు చేయగా రైతులు ఆ భూమి మాదని పేర్కొ ంటూ రాళ్ళు తొలగించారని యాకుబ్ పాషా పేర్కొన్నారు. ఈ విషయంపై తాను వెంకటాపూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, ఎస్సై విచారణ చేయగా, వారు గత నెల 24 వ తేదీన పోలీస్ స్టేషన్‌లో ఆ భూమికి మాకు ఎలాంటి హక్కులేదని, ఆ భూమిలోకి వెళ్లమని రాతపూ ర్వకంగా రాసిచ్చారని తెలిపారు. మా తాత అమ్మిన భూమిలో రైతులు పత్తి చేను వేసుకొని సాగుచేసుకుంటున్నారని అన్నారు. పత్రికలకు, అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ తప్పుదారి పట్టిస్తున్నారని, ఇది సరైంది కాదని, తాను గ్రామంలో బహిరంగ విచారణకు సిద్ధమని యాకుబ్ పాషా పేర్కొన్నారు.



# స్వర్ణకారులను ఆదుకోవాలని తహసీల్దార్‌కు ములుగు అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం

**స్వర్ణకారులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి**

**స్వర్ణకారుల మండల అధ్యక్షులు కందుకూరి రమేష్**

*వెంకటాపూర్, డిసెంబర్ 3, (ప్రభాతవార్త) :*

సామాజిక ఆర్థిక రంగాల్లో వెనుకబడుతున్న స్వర్ణకారులను ప్రభుత ్వం ఆదుకోవాలని స్వర్ణకారుల సంఘం వెంకటాపూర్ మండల అధ్యక్షులు కందుకూరి రమేష్ అన్నారు. స్వర్ణకారులకు ఉపాధి కల్పించాలని, ఆర్థికపరంగా బలోపేతం చేసేందుకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని శుక్రవారం ములుగు అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్‌కు, వెంకటాపూర్ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యూయలర్ షాపుల మూలంగా గ్రామీణం, పట్టణ ప్రాంతాల్లో స్వర్ణకారులు జీవనోపాధినిక కోల్పోతున్నారని, వారిని ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రాణాలు త్యాగం చేసిన శ్రీకాంతాచారి స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణకారులు ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక స్వర్ణకారులకు ఒరిగింది ఏమి లేదని ఆయన ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో నాయకులు రుద్రోజు రమేష్, గుగ్గిళ్ల రమణయ్య, బోనాల జగన్, బోనాల నవీన్, గుగ్గిళ్ల సాంబయ్య, సదానందం, పూసల రాజు తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

**ఎస్సై ఎస్.కె తాజొద్దీన్**

వెంకటాపూర్, డిసెంబర్ 3, (ప్రభాతవార్త) : గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని వెంకటాపూర్ ఎస్సై ఎస్.కె తాజొద్దీన్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో గ్రామీణ గ్రంథాలయాన్ని యువకులు పునర్నిర్మాణం చేశారు. సర్పంచ్ గట్టు కుమార స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై ఎస్. కె తాజొద్దీన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గ్రామస్తులంతా కలిసి ఐక్యంగా స్వచ్ఛందంగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. కాగా ఈ సందర్భంగా సాత్విక చారిటబుల్ ట్రస్ట్ నుంచి 12 కుర్చీలు, ఒక బీరువా బహుకరించారు. గ్రంథాలయం అధ్యక్షులు బీరెల్లి మనోజ్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితం మూతపడిన గ్రంథాలయానికి పూర్వ వైభవం తీసుకురావడం కోసం గ్రామస్తులు, యువకుల సహకారంతో గ్రంథాలయం నిర్వహించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కొండ గిరివర్ధన్, చిర్ర శివ కృష్ణ, మోటం యాకయ్య, గోస్కుల వినయ్, యాదండ్ల బాలకృష్ణ, అంబాల ప్రవీణ్, అలుగోజు శ్రీకాంత్, గోగు సాగర్, పబ్బ రమేష్, కొండ సాయి, వీరగాని శివ, బీరెల్లి శశిధర్, చిర్ర హరీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువకులకు అవగాహన సదస్సు

**యువత పోటీ పరీక్షలను సిద్ధం కావాలి**

**కాటాపూర్ హెచ్ఎం పాయం మానేశ్వర్ రావు**

*ములుగు, డిసెంబర్ 3, (ప్రభాతవార్త) :*

నిరుద్యోగ యువతీ యువకులు గ్రూపు 4 పరీక్షలకు పట్టుదలతో చదివాలని కాటారం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పాయం మానేశ్వర్ రావు అన్నారు. తాడ్వాయి మండలంలోని కాటారం గ్రామంలో నిరుద్యోగ యువతీ యువకులకు, వారి తల్లిదండ్రులతో కలిసి శనివారం సాయంత్రం ఉద్యోగ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటాపూర్ గ్రామంలోని సెకండరీ పాఠశాలలో అవసరమైన నైట్ వాచ్ మెన్, అటెండర్, లైబ్రేరియన్, రికార్డు అసిస్టెంట్, స్కావెంజర్ పోస్టు ల మంజూరు కోసం సంబంధిత అధికారుల ద్వారా జడ్పీహెచ్ఎస్ కాటాపూర్ హెచ్ ద్వారా ఫైల్‌ని సిద్ధం చేసి పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లవలసిందిగా సూచించడమైనదని ఆయన పేర్కొన్నారు. ఇట్టి ఖాళీలను గ్రూపు 4 పోస్టులను ద్వారా నింపడానికి ఆస్కారం ఉందని వివరించారు. ఈ ఫైల్‌ను పై అధికారుల ద్వారా రాజకీయ నాయకుల ద్వారా పోస్టులను మంజూరు చేసుకోవాలని ఆయన సూచించారు. చదువుకున్న యువత వారు చదువుకు సంబంధించిన పుస్తకాలను సేకరించి సమయాన్ని సద్వినియోగం చేసుకొని చదువుకోవాలని ఆయన తెలిపారు. ఈ అవగాహన సదస్సులో యువత గండు బిక్షపతి, రంగు, సత్యం, గండు హరీష్, సంజీవ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు లాభసాటి ధరకై ఉద్యమిద్దాం

**డిసెంబర్ 19న ఛలో ఢిల్లీ కిసాన్ గర్జన**

**ప్రాంత ప్రచార ప్రముఖ్ ల్యాగల శ్రీనివాస్**

*ములుగు, డిసెంబర్ 3, (ప్రభాతవార్త) :*

భారతీయ కిసాన్ సంఘ్ అఖిల భారత కమిటీ పిలుపుమేరకు ఈ నెల 19 న ఛలో ఢిల్లీ కార్యక్రమం రాంలీలా మైదానంలో జరిగే కిసాన్ గర్జన ర్యాలీకి రైతులు హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. దేశంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలైన అన్నదాతల ఆత్మహత్యల నివారణ, రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడం కోసం రైతు భద్రత పెంపొందించడానికి రైతుల భద్రత పెంపొందించడానికి ప్రధాన సమస్యలను కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది రైతులు కిసాన్ గర్జన ర్యాలీలో పాల్గొంటారు. రైతులు పండించిన పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు కారకులైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, రైతు లాభాన్ని ఆదారంగా చేసుకొని లాభసాటి ధర చెల్లించాలని తెలిపారు. వ్యవసాయ రంగం ప్రధాన ఇన్‌పుట్‌లపైన జీఎస్టీ రద్దు చేయాలని, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద చెల్లించే మొత్తాన్ని ద్రవ్యోల్బణం ఆధారంగా పెరుగుదల చేయాలి. పలు సమస్యలు నిరసిస్తూ బికెఎస్ రైతు గర్జన ర్యాలీకి పిలుపునిచ్చింది. ర్యాలీలో భారీ సంఖ్యలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని రాష్ట్ర అధ్యక్షులు జోగినిపల్లి శ్రీరంగారావు, ప్రధానకార్యదర్శి ఎం. రాజిరెడ్డి, కార్యదర్శి కె. సాయిరెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎం. శ్రీధర్ రెడ్డి, సంఘటన కార్యదర్శి వెంకటరెడ్డి, సురేందర్ రెడ్డి, ప్రాంత ప్రచార ప్రముఖ్ ల్యాగల శ్రీనివాస్ లు కోరారు.

# దామరవాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-సమక్క సారలమ్మ పరపతి సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు**

*తాడ్వాయి, (ప్రభాతవార్త) :*

మండలంలోని దామరవాయి గ్రామంలో సమ్మక్క సారలమ్మ పరపతి సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ఆ సంఘం అధ్యక్షులు కొర్లెబెల్లి గణేష్ ప్రారంభించారు. నిర్వహకులు మొరే బిక్షపతి ఆధ్వర్యంలో ఈ కేంద్రం నడుస్తుంది. గ్రామంలోని రైతులందరూ తాము పండించిన ధాన్యాన్ని ఈ కేంద్రంలో విక్రయించాలని సమ్మక్క సారలమ్మ పరపతి సంఘం ద్వారా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాం అన్నారు. గ్రామంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భరతపురం రమేష్, అలెం సాంబయ్య, కొండయి నరసింహులు, ఇటుకారి లక్ష్మయ్య, రామసాయం మల్లారెడ్డి, ఇటుకారి కృష్ణ, లోడారి సమ్మయ్య, గౌరవబోయిన బిక్షపతి, బుక్ కీపర్ సత్తిబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో పదివేల ఆర్థిక చేయూత

*ములుగు టౌన్, డిసెంబర్ 03, (ప్రభాతవార్త)*

మండలంలోని బండారుపల్లి గ్రామానికి చెందిన బీట్ బాక్సర్ పొన్నం రాణాప్రతాప్ గౌడ్ ఈ నెల 6న బెంగుళూరులో జరిగే ఇంటర్నేషనల్ మ్యూజిక్ కాన్ఫరెన్స్ కు సెలక్ట్ అయిన సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలు పదివేల రూపాయలను అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నోటితో అన్నిరకాల వాయిద్యాలను అనుకరిస్తూ అందరి మన్ననలు పొందడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సీనియర్ జిల్లా నాయకులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, బుర్ర జనార్దన్, గుండెబోయిన శ్రీహరి, పులి (పతంజలి) ప్రకాశ్ గౌడ్, మూల జగదీష్, సుద్దాల రాములు, సాంబయ్యలు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలి

**తదుపరి జరిగే దిశ సమావేశానికి**

**అన్నిశాఖల అధికారులు హాజరు కావాలి**

**మహబూబాబాద్ ఎంపీ, దిశ కమిటీ**

**చైర్మన్ మాలోత్ కవిత**

*ములుగు, డిసెంబర్ 03, ప్రభాతవార్త*

మారుమూల గ్రామ ప్రజలకు సైతం కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు మరింత సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ ఎంపీ, దిశ కమిటీ చైర్మన్ మాలోత్ కవిత అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ దిశ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయితీ రాజ్, వ్యవసాయ, మహత్మగాంధీ జాతీయ ఉపాధి పథకం, ప్రధానమంత్రి కృషి యోజన పథకం, గ్రామీణ స్వచ్ఛ భారత్, ప్రధానమంత్రి సడక్ యోజన, జాతీయ ఆరోగ్య మిషన్‌తో పాటు ఇతర పథకాల అమలు తీరుపై చైర్మన్ సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ



ఆధ్వర్యంలో నిర్వహించే పథకాలు సక్రమంగా అమలు జరిగేలా దిశ కమిటీ ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని, అధికారులు పథకాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలు తీరులో ఏ మైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కేంద్రస్థాయి పథకాలు అనేకం ఉన్నాయని జిల్లా వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని పథకాలు విజయవంతంగా కొనసాగాలని సూచించారు. దిశ సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని, ఇంజనీరింగ్ విభాగంలో ఎస్ఈ స్థాయి అధికారులు రావాలని అన్నారు. ఎవరూ హాజరు కాకపోవడంతో కొంత అసహానానికి గురయ్యారు. తదుపరి జరిగే దిశ సమావేశానికి అందరూ అధికారులు హాజరయ్యే విధంగా చూడాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ జగదీశ్వర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలలోని సమస్యల పరిష్కార వేదికనే దిశ సమావేశమని, ఈ సమావేశానికి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరై స్థానికంగా ఉండే సమస్యలైన బిఎస్ఎన్ఎల్, జాతీయ రహదారులు వంటి వాటిని ఎంపీ దృష్టికి తీసుకువస్తే ఈ సమస్యలను జరిగే పార్లమెంట్ సమావేశాల్లో వారు చర్చించేందుకు అవకాశం ఉంటుందని, స్థానిక సంస్థల సర్వసభ్య సమావేశాల మాదిరిగా ప్రజా ప్రతినిధులు హాజరై స్థానిక సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చి సమావేశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ ప్రభుత్వం పథకం ఉద్దేశం అమలు విధానంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనులు పూర్తిచేయాలని అన్నారు. ఎక్కడైతే మిషన్ భగీరథ పైపులు లీకేజీలు ఉన్నట్లయితే మరమత్తులు త్వరితగతిన పూర్తి చేసి ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీఓ అంకిత్, అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ గణేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, డీఆర్వో రమాదేవి, డీఆర్డీఓ నాగపద్మజ, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ శివలింగయ్య**

*జనగామ రూరల్, డిసెంబరు3 ప్రభాతవార్త :*

జిల్లాలో అన్నిపోలింగ్ కేంద్రాల పరిధిలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం జనగామ మండలం శామీర్‌పేట స్కూల్, జనగామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు పోలింగ్‌కేంద్రాలను అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి కలెక్టర్ శివలింగయ్య పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో



ఓటుకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని అన్నారు. కొత్తగా ఓటరు నమోదు చేసుకునే వారు ఫారం6లో పూర్తి వివరాలు నింపి బూత్‌లెవల్ అధికారులకు అందించాలన్నారు. అలాగే ఎవరైనా ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి మారినట్లయితే మార్పులు చేర్పులు, సవరణలు చేసుకునే వీలు కల్పించినట్లు తెలిపారు. ఓటరు ఐడీ కార్డులు పొంది ఉన్నవారు ఆధార్‌కార్డును అనుసంధానం చేసుకోవాలన్నారు. ఈ ప్రక్రియ ఎంతశాతం వరకు నమోదు చేశారని బూత్‌స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన సమయంలో పూర్తిచేసేందకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్ కలెక్టర్ వెంట ఉన్నారు.

# పరకాల సోషల్ మీడియా ఇంచార్జి రాకేష్‌కు సన్మానం

*మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 03*

పరకాల నిమోజకవర్గ స్థాయి ఐటి సోషల్ మీడిమా ఇంచార్జి గా ఇటీవల నియమించ బడిన బోల్లికుంట వాసి ఊరుకొండ రాకేష్ ను బిజెవైఎమ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోదాసి చిన్న 17వ డివిజన్ అధ్యక్షుడు నవీన్ కుమార్ యాదవ్ సమక్షంలో సన్మానించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ నాకు సహయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఇచ్చాన అవకాశం ను వినియోగించుకుంటూ పార్టీ కోసం నావంతు కృషి చేస్తానని తెలిపారు.



# సామాన్యుడికి పోలీసులు అందుబాటులో ఉండాలి

**వరంగల్ పోలీస్**

**కమిషనర్ ఏ.వి.రంగనాథ్**

వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 03:

సామాన్య ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉండటమే ప్రథమ లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ తెలియజేశారు. కమిషనరేట్ నూతన కమిషనర్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కార్యాలయానికి చేరుకున్న కమిషనర్ కు సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. వరంగల్ కమిషనరేట్‌కు చెందిన పోలీసు అధికారులు కమిషనర్‌ను మర్యాదపుర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం కమిషనర్



మీడియాతో మాట్లాడుతూ చట్టానికి లోబడి సేవలందిచడంలో కృషి చేయనున్నట్లు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భూ సమస్యల అధికమయ్యాయన్న సంగతి తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ సమస్యలను ఏఎస్ఓపిని అనుసరించి పరిష్కరించడం కోసం కృషి చేయన్నుట్లు పేర్కొన్నారు. సామాన్యుడిని దృష్టిలో పెట్టుకుని వారికి భరోసా కల్పించనున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ డాక్టర్ వినిత్ జి, డీసీపీలు వెంకటలక్ష్మి, అశోక్ కుమార్, సీతారాం, అదనపు డీసీపీలు వైభవ్ డైక్వాడ్, పుష్పారెడ్డి, సంజీవ్, సురేష్ కుమార్, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన

**జిల్లా కార్యదర్శి ఇనుముల శ్రీనివాస్**

*మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 03*



మిల్ కార్మికుడు పార్వతి బిక్షపతి వయస్సు 45 సంవత్సరాలు అకస్మాత్తుగా గుండే పోటుతో మరణించడం జరిగింది. మృతుడు బిక్షపతి ని వరంగల్ జిల్లా సిఐటియూ ఉపాధ్యక్షుడు ఇనుముల శ్రీనివాస్ జిల్లా కార్మిక నాయకులు దర్మారం లోని మృత్తుడి స్వగృహం చేరుకుని భౌతిక కాయం వద్ద శ్రద్ధాంజలి ఘటించి వాని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆల్‌మిల్స్ వర్కర్స్ యూనిమన్ వరంగల్ జిల్లా సిఐటియూ ఉపాధ్యక్షులు ఇనుముల శ్రీనివాస్ యూనియన్ నాయకులు అశోక్ ఇతర నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

*ధర్మసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 03*

టీఆర్ ఎస్ పార్టీ క్లస్టర్ ఇంచార్జిలు పార్టీ బలోపేతానికి కృషిచేయాలని టీఆర్ఎస్ పార్టీ ధర్మసాగర్ మండలం అధ్యక్షులు మునిగాల రాజు అన్నారు. స్దానిక ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు 2.3 గ్రామాలకు కలిసి పలువురిని క్లస్టర్ ఇంచార్జిలుగా నియమించారు. క్లస్టర్ ఇంచార్జిలు వారికి కేటాయించిన గ్రామాల్లోకి వెళ్లి 200ఓటర్లకు ముగ్గురిని ఇంచార్జిలుగా నియమించాలని వారు గ్రామాల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళె విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంల్లోటీఆర్ఎస్ ముఖ్యనాయకులతో క్లస్టర్ ఇంచార్జిభేటి స్దానిక ఎమ్మెల్యే డా.రాజయ్య ఆదేశాల వేరుకు టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునిగాల రాజు సూచనాల మేరకు క్లస్టర్ ఇంచార్జి గ్రామంలోకి వెళ్లిగ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో ముఖ్యనాయకులతో సమావేశం అయ్యారు.

# అరూరి గట్లుమల్లు ఫౌడేషన్ అధ్వర్యంలో జాబ్ మేళా

## భారీగా తరలివచ్చిన నిరుద్యోగ యువతి యువకులు

## జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన ఎమ్మెల్యే అరూరి



*మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 03*

వర్దన్నపేట నియోనకవర్గం వరంగల్ జిల్లా పధిలోని నిరుద్యోగా యువతి యువకులు 1500 ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ అధ్వర్యంతో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాను తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నిరుద్యోగులకు ఉద్యోగ కలింపంచాలనే ఉద్దేశ్యంతో అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండషన్ అధ్వర్యంలో మామునూర్4 వ బెటాలియన్ పక్కన ఉన్న హెచ్ఆర్ ఎస్ గార్డెన్స్ లో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన వచ్చింది. 100కు పైగా కంపెనీలు పాల్గొన్న ఈ జాబ్‌మేళాకు నిరుద్యోగ యువతి యువకులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగా యువతి యువకులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ మెగా జాబ్ మెళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో నిర్వహించిన జాబ్‌మేళాద్వారా సుమారు 450 మందికి ఉద్యోగాలు లభించాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎప్పుడు లేని విధంగా భారీగా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తున్న తరుణంలో నిరుదోగ యువతా ఆ ఉద్యోగాలను అందిపుచుకోవాలని 100 రోజుల పాటు ఉచిత శిక్షణ, స్టడీ మెటీరియల్, భోజన వసతితో అందించినట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా ఇటీవల జరిగినా ఎస్సై కానిస్టేబుల్ పరీక్షల437 మంది అభ్యర్దులు అర్హత సాధించడంతో వారికి దేహదారుడ్య శిక్షణ సైతం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రయివేట్ రంగాలలో కూడా ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలనే లక్ష్యంతో ఈ మెగా జాబ్ మెళా కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ సెక్రెటరీ అరూరి విశాల్, సిఈవో కొయ్యడ రాజు, ఆర్గనైజింగ్ కో ఆర్డినేటర్లు, వర్దన్న పేట నియోజక వర్గ ప్రజా పతినిధులు, యువతి యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ కార్యలయాన్ని ప్రారంభించిన ఎస్సై

*వేలేరు ప్రభాతవార్త డిసెంబర్ 03*



మండలకేంద్రం వేలేరు లోని అంబేద్కర్ కూడలి సమీపంలో వీరభద్ర మిల్లర్ యూనియన్ కార్యలయాన్ని స్దానిక ఎస్సై కె.నవీన్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వీరభద్ర మిల్లర్ యూనియన్ కార్యాలయ ప్రారంభ కార్యక్రమానికి ఎస్ఐ నవీన్ కుమార్ రాష్ట్ర నాయకులు ఇనుగుల రఘుపతి భూక్య శంకర్ బిఎస్ఆర్కే రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంంపత్ ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు. ఆ సందర్బంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని వాహానాలను మధ్యం సేవించి నడపరాదని సూనించారు. అనంతరం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను కష్టపడి చెమటోడ్చి సంపాదించుకునే కార్మికులు నేటికి సైతం పూర్తి స్దాయిలో లబ్ది పొందడం లేదని అన్నారు. యూనియన్ లోని ప్రతి సభ్యులు కార్మిక కార్డు పొంది ఉండాలని కార్మిక కార్డు పొందిన ప్రతీ కార్మికునికి ప్రభుత్వం నుంచి అందే లబ్ది చేకూరుతుందని వల్లడించారు. కార్మిక సంఘ బ్యాంకును అతి త్వరలో ఆర్‌బిఐ అందుబాటులోకి తీసుకురాన్నట్లు తెలిపారు. యూనియన్ లోని సభ్యులు సంఘనియమానిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని లేని యెడల యూనాయన్ పెద్దల తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వేలేరు గ్రా మం ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ ఎంసీటీసీ ఇట్టబోయిన సంధ్య భూపతి రాజు, శాలపల్లి ఉపసృంచ్ చిన్న వెంకన్న, తెరాస మండల ఆర్గనైజర్ కూరపాటి రమేష్, వీరభద్ర మిల్లర్ యూనియన్ అధ్యక్షులు గుగులోతు రవి, ఉపాధ్యక్షులు అందే ప్రసాద్, ప్రదాన కార్యదర్శి బానోతు అశోక్, కోశాధికారి ఆవుల మల్లేష్, ఆర్ మూబిలాల్, జి సంపత్, జి రవీందర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద పెండ్యాల గ్రామంలో ఎవరి ఇంటిని కూల్చివేయడం లేదు

## ఎవరు అదోళన చెందాల్సిన అవసరం లేదు

## రాజకియంగా ఎదురుకోలేకే సోషల్ మీడియాలో దుష్ప్రచారం

## ధర్మసాగర్ ఎంపిసి నిమ్మ కవిత రెడ్డి



*ధర్మసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 03*

పెద్ద పెద్యాల గ్రామంలో ఎవరి ఇంటిని కూల్చివేసేది లేదని ఎవరు కూడా ఆందోలన చెరెదాల్సి న అవసరం లేదని ధర్మసాగర్ ఎంపిపి నిమ్మ కవాత రెడ్డి తెలిపారు. మండలంలో పెద్ద పెద్యాల గ్రామంలో ఎంపిపినిమ్మ కవిత నివాసం లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపిపి నిమ్మ కవిత రాజిరెడ్డి మాట్లాడుతూ ఇటివల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మహిళా సంఘాల భవనాల కోసం ప్రభుత్వ స్థలాలను గుర్తించడం జరిగిందని అన్నారు. కట్టుకున్న ఇండ్లను కూల్చే అదికారం ఎవరికి లేదని ఎవ్వరికి పిర్యాదు చేయలేదని వివరించారు. పెండ్యాల గ్రామంలో సర్వే నంబర్ 263లో 8గుంటల ప్రభుత్వ భూమి ఉందని అధికారులు నోటీసులు ఇచ్చి సర్వే చేస్తున్నారే తప్పా ఎవరి ఇంటిని కూల్చే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలిపారు. అట్టి నంబర్‌లో స్థలం అన్యాక్రాంతం జరిగిందని మహిళా సంఘాల భవనాల కోసం సర్వే చేసే క్రమంలో ఆ విషయం బయట పదిందని అందుకే కోందరు రాజకీయంగా ఎదురుకోలేక సామాజిక మాద్యమాల ద్వారా దస్ర్పచారం చేస్తున్నారు అన్నారు. ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేసి అక్రమ నిర్మానాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ధర్మాసాగర్ ఇఆర్ఎస్ మండల మునిగెల రాజు, ఎంపిటిసి ఆకారపు నాగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి

*నడికూడ,ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించి రాబోవు రోజుల్లో తెలంగాణలో బీజేపి అదికారంలోకి రావడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ అన్నారు.నడికూడ మండల చర్లపల్లి గ్రామంలో బీజేపి నడికూడ మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఆద్వర్యంలో నార్లాపూర్,చర్లపల్లి,వెంకటేశ్వర్లపల్లి గ్రామాల శక్తి కేంద్రాల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్‌లో 21 మంది సభ్యులతో కార్యవర్గం ఏర్పాటు చేయాలని సభ్యులందరూ పార్టీ భలోపేతానికి కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.అదే విదంగా బీజేపికి అదికారం ముఖ్యం కాదు ప్రజల అభివృద్దే ముఖ్యమని నమ్మే సుశిక్షితులైన కార్యకర్తలున్నారని ఇలాంటి కార్యకర్తలు ప్రజలతో మమేకమై రాబోవు రోజుల్లో తెలంగాణలో బిజేపిని అధికారంలో తీసుకువస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్‌లు బూత్ అద్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

*వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 03:*

వరంగల్ జిల్లా నాయ్యసేవ అధికార సంస్ద అధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాగుల దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సేవ అధికార సంస్ద కార్యదర్శి జే.ఉపేందర్ రావు స్పందన మానసిక వికలాంగుల బధిరుల కేంద్రం లో న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యామూర్తి దివ్యాంగులతో కొంత సమయం వెచ్చించి, మాట్లాడుతూ దివ్యాంగుల సాంస్కృతిక కార్యమాన్ని చూసి ఎంతో సంతోష పడ్డారు. దివ్యాంగుల బాగోగులు చూసే సిబ్బందిని అభినందించారు. దివ్యాంగుల సంస్దలకు న్యాయసేవ అధికార సంస్దలు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని హామీ ఇచ్చారు. మానసిక దివ్యాంగులను చేరాదీయాలని వారిని అప్యాయత తో ఆదరించాలని ఈ సందర్బంగా కోరారు. ఎటువంటి న్యాయ పరమైన సలహాలకైననూ న్యాయ సేవ అధికార సంస్దలను ఆశ్రయించి న్యాయ సలహాలు సూచనాలు పొందవలసివదిగా సూచించారు. ఈ సందర్బంగా ఆశ్రమంలోని మానసిక దివ్యాంగులకు బిస్కెట్లను పంపీణి చేశారు, ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వహకురాలు యం. సుచరిత రెడ్డి, సిబ్బంది మానసిక దివ్యాంగులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

*హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 03*

గ్రేటర్ వరంగల్ మహనగరం లోని 66వ డివిజన్ హసనపర్తి పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి దేవాస్దానం లో పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హసన్‌పర్తి ఇన్స్‌పెక్టర్ రావుల నరేందర్ హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ కార్యవర్గ సభ్యులు వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయ పూజరులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశిర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐ తో పాటు పోలీస్ పిబ్బంది వలుగుల క్రాంతి కుమార్, గన్మెన్ నరేందర్, గౌడ సంఘం ప్రతి నిధులు హహిళలు పెద్దలు సంఖ్యలో పాల్గొన్నారు.



# జనగామ వార్త

## పిల్లల్లా పెంచుకున్న చెట్లను నరికారు..

### -రిటైర్డ్ సైంటిస్ట్ ఆవేదన

***బచ్చన్నపేట, డిసెంబరు3 ప్రభాతవార్త :***

పన్నెండు సంవత్సరాలుగా పిల్లల్లా చెట్టుచెట్టుకు నీరుపోసి పెంచిన చెట్లను నరికారని, అంతేకాకుండా రియల్టర్ల వలన తన భూమికి, తనకు ప్రాణాలకు ముప్పు ఉందని డీఆర్‌డీవో రిటైర్డు సైంటిస్ట్ కె.మధుసూదనరావు పోలీ





సులకు, ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేసి ఆవేదన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లోని డీఆర్‌డీవోలో సైంటిస్ట్‌గా విధులు నిర్వహించి రిటైర్మెంట్ తీసుకుని ప్రకృతి మొక్కలపై మక్కువతో తాను సంపాదించిన డబ్బులతో బచ్చన్నపేట మండలం గంగాపూర్ శివారులో 2010సంవత్సరంలో రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి అటవీశాఖ వారి 700టేకుమొక్కలను కొనుగోలు చేశానని తెలిపారు. 12సంవత్సరాలుగా తన చేతితోనే నీళ్ల పోసిన చెట్లను కొందరు రియల్టర్లు 500చెట్లను నరికేశారని, ఆవేదన వ్యక్తంచేశారు. రియల్టర్లు చంపుతామని బెదిరిస్తున్నారని, తనపై దయవుంచి తన ఆస్తికి, తన ప్రాణాలకు రక్షణ కల్పించి న్యాయంచేయాలని సీనియర్ సిటిజన్ చట్టం సెక్షన్ 2007 సెక్షన్ ద్వారా వృద్ధులకు, ఆస్తినష్టం, ప్రాణనష్టం జరగకుండా తనకు భద్రత కల్పించాలని ఆవేదన వ్యక్తంచేశారు.

## పార్టీ పటిష్టతకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

***కొడకండ్ల, డిసెంబరు3 ప్రభాతవార్త :***

టీఆర్ఎస్‌పార్టీ పటిష్టతకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని తెరాస మండల అధ్యక్షుడు సిందెరామోజీ అన్నారు. రామోజీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చెరువుముందు తండా గ్రామపార్టీ అధ్యక్షుడు సేవ్య అధ్యక్షతన తెరాస బూత్‌కమిటీలు వేశారు. ఈసందర్భంగా రామోజీ మాట్లాడుతూ మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ప్రతీ ఒక్కరూ పార్టీ పటిష్టతకు పాటుపడాలని కోరారు. గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం కోసం కృషిచేయాలన్నారు. అదేవిధంగా మండలకేంద్రంలో మండల రైతుబంధు అధ్యక్షులు, పట్టణ ఇన్‌చార్జి దీకొండ వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు వెంకటనారాయణ అధ్యక్షతన బూత్‌కమిటీ ఎన్నిక నిర్వహించారు. కడగుట్ట తండాలో గ్రామ ఇన్‌చార్జి పసునూరి మధుసూదన్ ఆధ్వర్యంలోగ్రామపార్టీ అధ్యక్షుడు మంచా అధ్యక్షతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పేరంరాము, డైరెక్టర్ కుందూరు అమరేందర్‌రెడ్డి, పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి.అసిఫ్, దేవస్థానం డైరెక్టర్ కోటగిరి కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల విజయమ్మ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

***జనగామ టౌన్, డిసెంబరు3 ప్రభాతవార్త :***

దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ జనగామ వారి ఆధ్వర్యంలో జనగామ జిల్లాలోని ఓంసాయి ఫంక్షన్‌హాల్‌లో జిల్లాసంక్షేమ అధికారిణి జెయంతి అధ్యక్షతన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. ముందుగా ఆర్ అండ్ బి అతిథి గృహం నుంచి ఓంసాయి గార్డెన్ వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. సమావేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జడ్పీచర్మన్ సంపత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నదని అన్నారు. వారు స్వశక్తితో ఎదిగేలా ప్రోత్సహిస్తుందని, ఎలాంటి సమస్యలైనా అధికారుల దృష్టికి తీసుకవస్తే పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మాట్లాడుతూ మానసిక ధైర్యంకన్నా గొప్పది లేదని దివ్యాంగులకు సూచించారు. కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ దివ్యాంగులు ఎదుర్కొన్న సమస్యలు అయినటువంటి సదరం సర్టిఫికెట్ రెన్యువల్ చేయించుకోలేనటువంటి వారి ఇంటివద్దకే అధికారులు వెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని, అర్హులై వారికి దివ్యాంగుల మోటార్‌వెహికిల్స్, బ్యాక్‌లాగ్ ఉద్యోగాలలో అవకాశాలు, అంత్యోదయ కార్డులు అందేలా చూస్తామన్నారు. అనంతరం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసినటువంటి ఆటలపోటీలో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులను అందచేశారు. అలాగే దివ్యాంగుల సంఘాల కమిటీ నాయకులను సత్కరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, డీడబ్ల్యువో జయంతి, డీఎస్‌వో రోజారాణి, డీఈవోరాము, లీడ్‌బ్యాంక్ మేనేజర్ ఇతర జిల్లా అధికారులు, సీడీపీవోరమాదేవి, ఫ్లోరెన్స్ తదితరులు పాల్గొన్నారు.

**-దివ్యాంగులు రాజకీయంగా ఎదగాలి..:**

**స్టేషన్‌ఘన్‌పూర్..:**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని డివిజన్‌కేంద్రంలోని మండల విద్యావనరులకేంద్రంలో భవిత నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్, రామతులసి ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ఎండి.అజామోహినుద్దీన్, చిల్పూర్ మండల నోడల్ అధికారి రవీందర్‌రావు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదామోహన్, భవిత కేంద్ర ఫిజియోథెరపీ డాక్టర్‌సురేఖ, మండ విద్యావనరుల కేంద్ర సిబ్బంది గిరి, రమేష్, లవన్, రవీందర్ పాల్గొన్నారు.

**- పాలకుర్తిలో..:**

ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకుని శనివారం మండలకేంనరదంలోని రాజీవ్‌చౌరస్తాలో నియోజకవర్గ దయన్న దివ్యాంగుల సేవాసమితి వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య అధ్యక్షుడు శీల అంజయ్యల ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ వి.యాకాఒతరావు. వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, అధ్యక్షుడు శీల అంజయ్యలు మాట్లాడారు. కార్యక్రమంలో మద్దికుంట్ల స్వామి, దిండిగాల వెంకన్న, మధు, భిక్కు.నర్సయ్య, యాకన్న, వెంకటేష్, రాంబాబు, చిరంజీవి, కుమారస్వామి పాల్గొన్నారు.





## భూరికార్డుల సవరణను సద్వినియోగం చేసుకోవాలి

### -తహసీల్దార్ ఎండి.అన్వర్

***రఘునాథపల్లి, డిసెంబరు3 ప్రభాతవార్త :***

ప్రభుత్వ ధరణిలో రైతుసమసనయలప రిష్కారం కోసం రికార్డుల సవరణ జరుగుతుందని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని రఘునాథపల్లి మండల తహసీల్దార్ ఎండి.అన్వర్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎలాంటి డాక్యుమెంట్‌లు లేకుండా ఇతరుల భూముల్లో పట్టాలు పొందడంకానీ, కబ్జాగానీ కలిగి ఉన్నట్లయితే వాటిని సరిచేసుకుని వాస్తవంగా హక్కుదారులు భూమి హక్కులు పొందేందుకు ప్రభుత్వ అవకాశం ఇచ్చిందన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం రికార్డుల సవరణ జరుగుతుందని ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మీసేవా ద్వారా దరఖాస్తు నమోదు చేసుకోవాలని కూడా సూచించారు. చాలామంది అక్రమంగా రికార్డులు పొంది ఉన్నారని, ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. మేకలగట్టు గ్రామంలో ఎంపీటీసీ భిక్షపతినాయక్ కుటుంబంపై అదే గ్రామస్తులు చీఫ్‌సెక్రటరీ సోమేష్ కుమార్, జిల్లా కలెక్టర్ శివలింగయ్యలకు పిర్యాదు చేశారని, సదరు అధికారుల ఆదేశాల మేరకు తాను రికార్డుల సవరణ చేపట్టినట్లు తెలిపారు. భిక్షపతి నాయక్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు అక్రమంగా పట్టా కలిగి ఉన్న రికార్డులను ఆయన విలేకరుల ముందు ఉంచారు. తనకు ఎంపీటీసీ, వ్యక్తిగతంగా ఎవరిపట్ల ఎలాంటి దురుద్దేశం లేదన్నారు. నిరాధారమైన మాటలతో ప్రజలను, అధికారులను ఎంపీటీసీ తప్పుదోవ పట్టించడం సరైంది కాదన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాను పనిచేస్తున్నానని అన్నారు. ఇప్పటివరకు స్వచ్ఛందంగా పదిమంది తమ పేరుమీద అక్రమంగా ఉన్న రికార్డులను తొలగించాలని ముందుకు వచ్చాని ఆయన వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న భూ విస్తీర్ణం నమోదు, పేరు తదితర వివరాల మార్పులకోసం ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందించిన ఎమ్మెల్సీ కడియం

***జఫర్‌గడ్, డిసెంబరు3 ప్రభాతవార్త :***

మండలంలోని అల్వార్‌పండా తండాకు చెందిన భూక్యప్రేమ్‌నాయక్ ఆస్పత్రిలో ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఎల్‌ఓసీ అందచేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన భూక్యప్రేమ్‌నాయక్ ఇటీవల ద్విచక్ర వాహనం నడుపుతూ ఢీకొనడం జరిగింది. తీవ్రగాయాలు కావడంతో అతనిని ఇటీవల నిమ్స్ఆస్పత్రిలో చికిత్సపొందుతుండగా మెరుగైన చికిత్స కోసం రూ.1.50లక్షల ఎల్‌ఓసి వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో బానోతురాజేష్‌నాయక్, స్థానిక సర్పంచ్ బానోతు తులసి, ఎంపీటీసీ దేవేందర్, గోపినాయక్, నరేష్‌నాయక్ పాల్గొన్నారు.

**- పీఏసీఎస్ డైరెక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన కడియం..:**

మండలంలోని తమ్మడపల్లి గ్రామానికిచెందిన పీఏసీఎస్ డైరెక్టర్ కొత్తసాంబరాజు తల్లి శశిరేఖ మరణించడంతో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సాంబరాజును పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిత సుధాకర్, బాబు, ఉపసర్పంచ్ తుమ్మరవికుమార్‌రెడ్డి, రేగడితండా సర్పంచ్ భూక్యపార్వతినాయక్, నాయకులు కుల్లా మోహన్‌రావు, గండిరమేష్, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులునాగరాజు పాల్గొన్నారు.






# ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి

**-విద్యాశాఖ మంత్రికి**

**వినతి : ఎంపిపి**

*మల్హర్‌రావు, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని ప్రభుత్వ, ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర విద్యశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డికి ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు శనివారం జిల్లాకేంద్రంలో జరిగిన సమావేశంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..మండలంలో ఉపాధ్యాయులు



సరిపడలేక విద్యార్థులకు నాణ్యమైన బోధన అందడం లేదని అన్నారు. ఎక్కువగా మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో ఆంగ్లం, తెలుగు, జీవశాస్త్రం తదితర సబ్జెక్టులకు భోదించే ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చదువు వలన వెనుకబడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా మండలంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయయ పోస్టులను తాత్కలిక ఉపాధ్యాయులను నియమించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## నాయకపోడ్ పెద్దతూండ్ల మహిళ కమిటీ ఎన్నిక

**-అధ్యక్షురాలుగా జంగ బుచ్చక్క**

*మల్హర్‌రావు, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దతూండ్ల గ్రామ మహిళ నాయకపోడ్ కమిటీని ఎన్నుకున్నట్లు నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య, జిల్లా వర్కింట్ ప్రెసిడెంట్ కండెల రాంచంద్రం తెలిపారు. ఈమేరకు శనివారం కమిటీని ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు. అధ్యక్షురాలుగా జంగ బుచ్చక్క, ఉపాధ్యక్షులుగా బొడ్డు లలిత, ప్రధాన కార్యదర్శిగా మందారపు దేవక్క, కోశాధికారిగా జంగ రజితి,, సంస్కృతి కార్యదర్శిగా కస్తూరి శ్యామల, ప్రచార కార్యదర్శిగా గాద బుచ్చక్క, సలహదారునిగా కుర్రి సుమలత, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కస్తూరి సారక్క తదితరులను నియమించుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో కాటారం సబ్ డివిజన్ ఉపాధ్యక్షుడు గుంటి నాగరాజ్, కొయ్యూర్ గ్రామశాఖ అధ్యక్షుడు ఊరవేది భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా తోట రాధాకృష్ణ, మండల నాయకులు గొట్టం లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## మావోల కదిలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*మహాముత్తారం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



మండలలోని గ్రామాల్లో మావోల కదలికలపై ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని మహాముత్తారం ఎస్ఐ రమేష్ పేర్కోన్నారు. మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ క్రార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడారు. ఈనె 8వరకు పిఎల్‌జిఏ వార్తోసవాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు విస్రృతంగా వాహన తనిఖీలు అనుమానితులను ప్రశ్నించి వదిలేస్తున్నారు. కనుకునూర్ రెడ్డిపల్లి వైపున గల కల్వర్టులను తనిఖీ చేశారు. ఈతనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

*మహాముత్తారం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



మండలంలోని యామన్‌పల్లి కూడలిలో శనివారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా బొబ్బిలి రాజు గౌడ్ ఆధ్వర్యంలో దివ్యాంగులతో కేక్ కట్ చేపించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు హజరై వేడుకల్లో పాల్గొన్నారు. యామన్‌పల్లి సర్పంచ్ రత్నం బక్కయ్య, జీలపల్లి సర్పంచ్ కొనపర్తి మల్లిక సత్యనారాయణ, బోర్లగూడెం ఎంపిటీసీ జాటోత్ వసంత-రూపానాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు అటెంట చంద్రయ్య, మహాముత్తారం వికలాంగుల మండల అధ్యక్షుడు బొబ్బిలి రాజు గౌడ్, ఉపాధ్యక్షుడు బంధం పుల్లయ్య, బోడ రాజబాబు, స్వామి, లక్ష్మణ్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీలపై జరుగుతున్న దాడులపై పోరాటం చేయాలి

*మల్హర్‌రావు, డిసెంబర్ 3, ప్రభాతవార్త*




సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులపై పోరాటం చేయాలని చైల్డ్‌లైన్ అధికారి పులిగంటి సుప్రియా అన్నారు. స్త్రీ హింస పక్షత్సవాల్లో బాగంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, శిశూ, మహిళా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు మండల సూపర్ వైజర్ సరస్వతితో కలిసి శనివారం మండలంలోని పెద్దతూండ్ల, తాడిచర్ల, రుద్రారం, కొయ్యూరు తదితర గ్రామాల్లో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేఖ పక్షోత్సవాలను నిర్వహించి మహిళలకు అవగాహన కల్పించారు.

## పుట్ట దంపతులచే మహిళ అధ్యక్షురాలుకు సన్మానం

*కాటారం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



మహిళ చైతన్య సదస్సును పురస్కరించుకొని టిఆర్ఎస్ పార్టీ మంథని నియెజకరవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు దంపతుల ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు డా.ఎలుబాక సుజాతను శాలువాతో ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఈమేరకు సమావేశంలో మహిళలకు పుట్ట దంపతులు తగు సూచనలు చేసినట్లు తెలిపారు. ఈసమావేశంలో స్థానిక మహిళలు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నట్లు తెలిపారు.

## హక్కులకు భంగం కలుగకుండా చూసుకోవాలి

**-సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి**

*కాటారం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

స్త్రీకి హింసలకి వ్యతిరేఖంగా అంతర్జాతీయ పక్షోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాలతో జిల్లా సంక్షేమాధికారి పర్యవేక్షణలో సఖి సెంటర్ ఆధ్వర్యంలో మండలంలోని రైతువేదికలో జరిగిన మహిళా సంఘాల సమావేశంలో పాల్గొని మాట్లాడినట్లు సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి తెలిపారు. ప్రతి ంటిలో మగ, ఆడ పిల్లలను సమానంగా చూడాలన్నారు. పిల్లలకు సంబంధించి సంబంధిత హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో సిడిసిఓ ఆర్.రాధిక, కేస్ వర్కర్ మాధవి, ఐకేపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి పెన్సిల్ ఆర్ట్ ఫోటోను అందించిన ఆదర్శ విద్యార్థినీ

*కాటారం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు వచ్చేసిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డికి కాటారం ఆదర్శ హైస్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థిని రోహిణీ స్వయంగా పెన్సిల్‌తో మంత్రి చిత్రాన్ని గీసి తనకి అందించారు. ముగ్ధురాలైన మంత్రి విద్యార్థినిని అభినందించారు. చిత్రలేఖనంలో మరింత రాణించాలని ఆశీర్వదించారు. విద్యార్థినిని ఎంపి పసునూరి దయాకర్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జెడ్పీ ఛైర్మన్‌లు జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, గండ్ర జ్యోతిలు ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపక ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక ప్రజా సమస్యల పరిష్కారానికి వ్యకాస పోరాటం

**హన్మకోండ జిల్లా ప్రదాన కార్యదర్శి**

**గుమ్మడి రాజుల రాములు**

**వ్యకాస మండల అధ్యక్షులు మాణాల సుధాకర్**

**రాష్ట్ర కార్యదర్శి వేల్పుల రవి ఏకగ్రీవ ఎన్నిక**

*వేలేర్ ప్రభాతవార్త డిసెంబర్ 03*

వ్యవసాయ కార్మికుల సమస్యలు ప్రజా సమస్యల పరిష్కారానికి వ్యకాస పోరాటం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హన్మకొండ జిల్లా ప్రదాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ కార్మిక సంఘం మండల హాహాసభలో ఆయన ముఖ్య అతాదిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కమిటి అధ్యక్ష కార్యదర్శులుగా బాణాల సుదాకర్, వేల్పుల రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భూమి పంచాలి కూలి పెంచాలి కుల వివక్షను శ్రమ దోపిడిని అడ్డుకోవాలని, పేదలకు విధ్యా వైద్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. 1934లో పుచ్చల పల్లి సుందరయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించారని అది దేశంలో విస్తరించి ప్రస్థుతం హన్మకొండ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని నివాసం ఉండడానికి సిద్దపడి సాగు చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వేల్పుల రవి, శంకరయ్య, యాకుబ్ పాషా, శ్రీనివాస్, మంజుల, శ్రవణాంజలి, పుష్పాంజలి, మధురవేణి, రేణ, విజయరాణి, నవరత్న, వివిద గ్రామాల భాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్



వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పోద్దు పోయే వరకు సాగిన మంత్రి పర్యటన

*టేకుమట్ల, డిసెంబర్ 03, ప్రభాతవార్త*



టేకుమట్ల మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్స వ వంకుస్థాపన కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి శనివారం పాల్గోన్నారు. అలస్యంగా వచ్చిన మంత్రి పర్యటన రాత్రి పోదు పోమే వరకు కొనసాగింది. పిఎల్జీఏ వారోత్స వాల నేపపథ్యంలో సాగిన మంత్రి పర యటనకు చల్లా రాజు, ఆధ్వర్యంలో పోలీసులు అడగడుగునా బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రి పర్యటన ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మంత్రి పర్యటన మండలంలో తోలిసారి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి సుమారు 9 ఏళ్ళు గడుస్తుంది. తోమ్మిదేళ్ల కాలంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి పర్యటించడం ఇదే తోలిసారి కావడం విశేష ం, మంత్రి పర్యటనకు వీక్షించేందుకు మండలంలోని ప్రజా ప్రతినిధులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## ఆశా వర్కర్‌ల సమస్యలను పరిష్కరించాలి

*భూపాలపల్లి, డిసెంబర్ 03, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్‌ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటియు అనుబంధ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెటు కొండ లక్ష్మి డిమాండ్ చేశారు. సీఐటియు ఆద్వర్యంలో శనివారం 100 పడకల ఆసుపత్రి సూపరెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కంటివెలుగు, లెప్రసీ, టీబీ డబ్బులను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని పథకాలను ప్రజల వద్దకు తీసకువెళుతున్న ఆశా వర్కర్‌ల డిమాండ్లను సానుకూలంగా స్పందించి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు బందు సాయిలు, చెన్నూరి శేఖర్, దుర్గ, నాగలత, దీప, శారద తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

*భూపాలపల్లి, డిసెంబర్ 03, ప్రభాతవార్త*



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్స వం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రగతి భవన్‌లో దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లా సంక్షేమాధికారి సామ్యూల్ అద్యక్షత వహించగా డిఎల్ఎస్ఎ చైర్మన్ భూపాలపల్లి నారాయణబాబు, జిల్లా జడ్జీ ఎన్ రాంచందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. అనంతరం జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేయగా కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి పురుషోత్తం, మెప్మా అధికారి రాజేశ్వరి, దివ్యాంగుల కమిటీ సభ్యులు నర్సింగరావు, నీలాంబ్రం, రఘు, ప్రశాంతి, కుమారస్వామి పాల్గోన్నారు.

# మౌలిక సదుపాయల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట

**-విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి...**

**-కస్తూర్బాగాంధీ ఆశ్రమ పాఠశాల ప్రారంభం**

**-ఉన్నత పాఠశాలలో మన ఊరు .. మన బడి అభివృద్ది పనులకు నిర్మాణానికి 2.25 కోట్లు మంజూరుకి హామీ**

*టేకుమట్ల డిసెంబర్ 03, ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం కార్పోరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసు ్తందని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసి సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రరెడ్డి సృష్టం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మన ఊరు మన బడి పథకంలో మౌలిక వసతుల కల్పన అభివృద్ధి పనుల కోసం రూ. 47.36లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే రూ.2.86 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం విద్య వ్యవస్థకు ప్రత్యేక నిధులు కేటాయించి పాఠశాల కళాశాల విద్యను అందుబాటులోకి తెచ్చిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు స్టేట్ ర్యాంకుల్లో పోటీ పడుతున్నారని గుర్తు చేశారు. ప్రధానంగా బాలికల విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. వారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం బాలికల విద్యకు అవకాశాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. టేకుమట్ల కస్తూర్బాగాంధీ కళాశాల భవనిర్మాణం కోసం రూ.2.25 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలో టెండర్లను పిలిచి నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. సమావేశంలో టి ఎస్ ఈ డబ్యూ ఐడిసి చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ దేవసేన అడిషన్ కలెక్టర్ దివాకర, జిల్లా గ్రాంథాలయ చైర్మన్ బుర్ర రమేష్, డిఈఓ రాజేందర్, ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, అంకుషాపూర్, టేకుమట్ల సర్పంచులు శ్రీనివాస్, సర్వోత్తమ్ రెడ్డి, వివిధ శాఖల అదికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గోన్నారు.

# తిరుపతి కుటుంబాన్ని పరామర్శించిన సింగరేణి జీఎం

*భూపాలపల్లి, డిసెంబర్ 03, ప్రభాతవార్త*



కార్మిక నేత, టీబీజీకేఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ కొక్కుల తిరుపతి శనివారం తెల్లవారుజాములన అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు పరామర్శించి ప్రగాడ సానుభూతిని ప్రకటించారు. గత కొన్నేళ్లుగా కార్మిక నేత తిరుపతితో తనకు గత అనుబందాన్ని గుర్తు చేశారు. కార్మిక సంఘం నేతగా కార్మికుల సమస్యల పట్ల ఎప్పటి కప్పుడు స్పందిస్తూ వారి సంక్షేమం విషయాలను తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని పలుమార్లు కొరిన మంచి మనిషి మన మద్య లేకపోవటం భాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి భార్య స్వరూపను ఓదార్చారు. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి సభాపతి, ఎంఎల్‌ఏసి సిరికొంద మదుసూదనాచారి కొక్కుల తిరుపతి భౌతిక గాయం వద్ద పుష్పగుచ్ఛం వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, టీబీజీకేఎస్, తెలంగాణ ఉద్యోగుల సంఘం, బీఎంఎస్, సీఐటియు నాయకులు కొరిమిరాజ్‌కుమార్, మోటపలుకుల రమేష్, జోగ బుచ్చయ్య, పసునూటి రాజేందర్, బి మదుకర్‌రెడ్డి, చల్లూరి మదు, రత్నం సమ్మిరెడ్డి, మెత్కుపల్లి సమ్మిరెడ్డి, సుదర్శన్ గౌడ్, పలు గనుల ఫిట్ కార్యదర్శులు, కామెర గట్టయ్య, అప్పాని శ్రీనివాస్, బందు సాయలు, కంపేటి రాజయ్య, పద్మశాలి సంఘం నాయకులు గోనే భాస్కర్, దాసరి సుదర్శన్, కుసుమ క్రిష్ణమోహన్, బత్తుల హరినాద్, భీమనాదుని సత్యనారాయణ, ఈగ రవికిరణ్, కుసుమ సుధాకర్, అడ్డగట్ల శ్రీధర్ తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు.

# టీబీజీకేఎస్ నేత కొక్కుల తిరుపతి మృతి

**కార్మిక నేతకు పలువురి సంతాపం**

**ఎంఎల్ఏ దంపతుల సంతాపం**

*భూపాలపల్లి, డిసెంబర్ 03, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ కొక్కుల తిరుపతి శనివారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత ఐదు రోజుల క్రితం ఉపిరితిత్తుల వ్యాధితో ఆస్పత్రిలో చేరిన తిరుపతి చికిత్స పొందుతూ అకాలమరణం పొందాడు. ఆయన మృతితో భూపాలపల్లి కోల్‌బెల్ట్ ప్రాంతం శోక సముద్రంలో నిలిచింది. ఆయన మరణవార్త విన్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున భూపాలపల్లి పట్టణంలోని ఆయన నివాసం వద్దకు వచ్చి చివరిసారి చూసి కన్నీటి పర్యంతం అయ్యారు. కార్మిక నేత తిరుపతి మరణవార్త విన్న భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, ఇతర టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, టిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్‌లు తిరుపతి భౌతిక గాయం వద్ద పుష్పగుచ్ఛాలను పెట్టి ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం మద్యాహ్నం కొక్కుల తిరుపతి అంతిమయాత్ర కొనసాగగా వేలాది మంది సానుభూతి పరులు పాల్గోన్నారు. కాగా ఆయన భార్య స్వరూప భూపాలపల్లి మున్సిపాలిటిలో కౌన్సిలర్‌గా కొనసాగుతుండగా ఆయనకు ఒక కుమార్తే, కుమారుడు ఉన్నారు. ఇదిలా ఉండగా కొక్కుల తిరుపతి మరణవార్త విన్న ఇతర కార్మిక సంఘాలకు చెందిన నాయకులు, కుల సంఘాలకు చెందిన నాయకులు హాజరై ప్రగాడ సానుభూతిని ప్రకటించారు.

## అమరుల త్యాగాలను అపహాస్యం చేస్తున్న ప్రభుత్వం

**- శ్రీకాంతాచారికి కొవ్వొత్తులతో ఘన నివాళి**

**- తెలంగాణ జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

తెలంగాణ అమరవీరుల త్యాగాలను ప్రభుత్వం అపహాస్యం చేస్తుందని తెలంగాణ జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 9వ వార్డులో తెలంగాణ కోసం మలిదశ ఉద్యమంలో ప్రాణాలర్పించిన కాసోజు శ్రీకాంతాచారి 13వ వర్ధంతిని పురస్కరించుకొని కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి సలిపిన శ్రీకాంతాచారి బలిదానం, తుపాకితో తనకు తానుగా కాల్చుకొని నేకొరిగిన పోలీసు పుట్టకొక్కుల కిష్టయ్య అమరత్వాన్ని తెలంగాణ సమాజం ఎన్నటికీ మరువలేనిదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు సరైన గుర్తింపు రాకపోగా అవమానాలు, ఛీత్కరింపులే మిగిలాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చదువుకున్న యువతకు ఉపాధి కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అదేవిధంగా బిసిల అభివృద్ధి, నిధుల కేటాయింపు అన్నీ కాగితాల వరకే పరిమితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక నిధులు కేటాయించి వారి అభ్యున్నతికి తోడ్పాటునందించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ఉమ్మగాని మధు, మండలాధ్యక్షులు వంగాల సోమనర్సయ్య చారి, మురళి, వేణు, సాత్విక్, మూర్తి, సాగర్ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శప్రాయుడు డా॥ గుగులోతు రవి

**- జెడ్పీటీసి శారద**

*మరిపెడ, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి గుగులోతు రవి తనదైన శైలిలో విధులను సక్రమంగా నిర్వహిస్తూ ఇతర అధికారులకు ఆదర్శ ప్రాయంగా



నిలుస్తున్నారని జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, ఎంపీపి గుగులోతు అరుణ రాంబాబు అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రంలో ఎంపీపి గుగులోతు అరుణ అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం మూడు నెలల్లో 30 గర్భిణీలకు సాధారణ డెలివరీలు చేసి ఇటీవల జిల్లా కలెక్టర్ కె. శశాంక చేతుల మీదుగా అవార్డు గ్రహీత డా॥ రవికి జెడ్పీటీసీ శారద, ఎంపీపి గుగులోతు అరుణ శాలువాతో సత్కరించి ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఉప వైద్యాధికారి మురళీధర్, మరిపెడ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలరు ఊరుకొండ శ్రీనివాస్, వైద్య సిబ్బంది కోటేశ్వరి, ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

## మహాసభలను విజయవంతం చేయాలి

*మరిపెడ, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

ఈ నెల 13 నుండి 16వ తేదీ వరకు హైద్రాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ ఆల్ఇండియా 17వ మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు పెద్దబోయిన వీరబాబు నాయకులకు పిలుపునిచ్చారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మితో కలిసి మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయడం జరుగుతుందన్నారు. నూతనంగా ఏర్పడిన పలు మండలాలలో గురుకుల పాఠశాలను ఏర్పాటుచేయాలని కోరారు. స్కాలర్‌షిప్‌ల రద్దును కేంద్రప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు. స్కాలర్‌షిప్‌ల రద్దుతో పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్, శ్రీకాంత్, సందీప్, ప్రదీప్, నిఖిల్, అనిల్, రాజేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.



## అమరుల కుటుంబాలకు అండగా నిలవాలి

*మరిపెడ, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన ప్రాణాలను అర్పించిన పోరాట వీరుడు కాసోజు శ్రీకాంతాచారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని



తెలంగాణ అమరవీరుల కుటుంబాల వేదిక రాష్ట్ర అధ్యక్షులు జర్పుల నరేష్ నాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఠాగూర్ జూనియర్ కళాశాలలో శ్రీకాంతాచారి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తెలంగాణ అమరవీరులకు వర్ధంతి సభలను అధికార లాంఛనాలతో నిర్వహించాలన్నారు. అమరవీరుల కీర్తిని భావితరాలకు అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఠాగూర్ కళాశాల కరస్పాండెంట్ మధుసూధన్ రెడ్డి, ప్రిన్సిపల్ గంధశిరి రమేష్, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఉపేందర్ రెడ్డి, సురేష్, ప్రవీణ్, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాలి

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

జిల్లా పరిధిలోని కంటి వెలుగు కార్యక్రమాలలో పారామెడికల్ ఆప్తాల్మిక్ అధికారి పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయం నుండి శనివారం ఒక ప్రకటన వెలువడింది. ఈ పోస్టుకు మూడున్నర నెలల పాటు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఈ నెల 5న జిల్లా కేంద్రంలోని వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు ఇంటర్వ్యూకి హాజరు కావాలని కోరారు.

## దివ్యాంగుల కోసం ప్రత్యేక శాఖను కేటాయించడం పట్ల హర్షం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

రాష్ట్రప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల కొరకు ప్రత్యేక సంక్షేమ శాఖను ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించటం పట్ల హర్షనీయమని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సమితి రాష్ట్ర కన్వీనర్ గుండు రవి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్థూపం వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హన్మంతు, శంకర్, సైదులు, సతీష్, మాధవి, జ్యోతి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, తొర్రూరు**

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం కోసం నిర్లక్ష్యం చూపుతుందని సమస్యల పరిష్కారం కోసం హైద్రాబాద్‌లో ఈ నెల 9, 10 తేదీలలో



నిర్వహించే తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు అన్నారు. శనివారం మండలంలోని ముడుపుగల్ గ్రామంలో మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గీత పనివారల సంఘం 65 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తండ సందీప్, జెర్రిపోతుల వెంకటేష్, వేముల కృష్ణ, తండ పెద్దులు, పొలగాని శ్రీనివాస్, గడ్డం రాఘవులు, కొంపెల్లి శ్రీనివాస్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరుడు శ్రీకాంతాచారి

**- నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డా॥ డోలి సత్యనారాయణ**

*మహబూబాబాద్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సకల జనులు ఉద్యమాలు చేస్తుంటే ఆ ఉద్యమాలతో తెలంగాణ వస్తుందో, రాదో అని మలిదశ తెలంగాణ



ఉద్యమాన్ని పురస్కరించుకొని తొలి అమరుడైన శ్రీకాంతాచారి త్యాగాలను మరువలేనిదని నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డా॥ డోలి సత్యనారాయణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నలంద కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు కోసం 12 వేల మంది అమరులు ప్రాణత్యాగం ఫలితంగానే నేడు తెలంగాణ ఏర్పడిందని, శ్రీకాంతాచారి తన తుది శ్వాస వరకు పోరాటం చేసిన గొప్ప వీరుడు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.బి. శంకర్, బుర్ర గోవర్ధన్, కృష్ణారావు, రమేష్, యాకూబ్ పాషా, ప్రసాద్, రవి, తిలక్, యాకయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు

*మహబూబాబాద్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే ఉపాధ్యాయుల మీద ఆధారపడి ఉంటుందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంక బద్రీనారాయణ అన్నారు. శనివారం మండలంలోని మాధాపురం గ్రామంలోని ప్రభుత్వోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేపటి భవిష్యత్తు కోసం విద్యార్థులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించడంతో ఎంతో ఉపయోగపడుతుందని నేటి విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్తుకు బంగారు బాట ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యామయులు స్నేహలత, సుజాత, సౌభాగ్య, దుర్గయ్య, నాగరాణి, శేఖర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచితవైద్య శిభిరం నిర్వహించడం అభినందనీయం

**నెల్లికుదురు,డిసెంబర్ 3,ప్రభాతవార్త**

ఉచితవైద్య శిభిరం నిర్వహించడం అభినందనీయమని తెరాస మండల వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, తెరాస నాయకులు చిర్ర శ్రీనివాస్ గౌడ్, నైనాల తెరాస గ్రామశాఖ అధ్యక్షులు పెరుమాండ్ల ఉపేందర్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని నైనాల గ్రామంలో ముత్తూట్ ఎం జార్జ ఫౌండేషన్, సీజీఆర్, వందేమాతరం స్వచ్ఛందసంస్థల సహకారంతో సిడిఆర్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....వైద్య ఆరోగ్య పరీక్షలకోసం పట్టణ ప్రాంతాలకు వెళ్ళి వైద్య పరీక్షలు చేయించుకునే ఆర్థిక స్తోమత లేక అనేకమంది ప్రజలు ఇబ్బందులకు గురౌతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఏలాంటి డబ్బులు తీసుకోకుండా ఉచితంగా బిపి,షుగర్,కిడ్ని, లివర్‌కు సంబందించిన వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు తెలుపడం నిజంగా గర్వించతగ్గ విషయమన్నారు.గ్రామంలో చేపట్టిన శిభిరంలో సుమారు 2 వందల మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మెన్ ఆవుల సాయిమల్లు, రైతులు యాసం వెంకన్న, దండంపెల్లి వెంకటసాయిలు, జాగిరి యారసాయిలు, శివార్ల నగేష్,పెరమాండ్ల వీరభద్రం గౌడ్, బత్తిని నవీన్‌గౌడ్, అజయ్‌గౌడ్, సంస్థ ప్రతినిధులు బందు దర్గయ్య, శ్రావణ్ కుమార్, నాగలక్ష్మి పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**నర్సింహులపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో సమగ్ర శిక్షా తెలంగాణ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మండల నోడల్ ఎచ్ఎం శ్రీలత పాల్గొని మాట్లాడుతూ....దివ్యాంగులు విభిన్న నైపుణ్యం కలిగిన వారన్నారు.నేటి సమాజంలో అన్ని రంగాల్లో దివ్యాంగులు విజయాన్ని సాధిస్తూ అందరిలో ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తున్నారన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకోసం సమగ్ర శిక్ష తెలంగాణ ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక్క సహిత విద్య భోదకున్ని నియమించి భవిత సెంటర్లో ఇంటి వద్ద విద్యా భోదన చేస్తున్నారన్నారు.అనంతరం మండల ఐఈఆర్‌పి యాకాంబ్రం మాట్లాడుతూ....ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను గుర్తించి వారి కోసం ఏఎల్ఐఎం జివో క్యాంపు ద్వార వైద్య పరీక్షలు నిర్వహించి వినికిడి ఉపకరణాలను ఉచితంగా అందిస్తుమన్నారు. అనంతరం విద్యార్థులకు భహుమతులు అందచేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్ఎం బిక్షపతి, శీనయ్య, వివిద సంఘాల బాద్యులు మహేందర్, ప్రవీణ్‌కుమార్, ఎంఐఎస్ కోఆర్డీనేటర్ భూక్య లక్ష్మి, సిఆర్‌పిలు శేషుకుమార్, రవి, వీరన్న, నాగేశ్వర్‌రావు, నరహరి, మెసెంజర్ సైదులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

**నర్సింహులపేట,డిసెంబర్ 3, ప్రభాతవార్త**

కెజిబివి ఉపాద్యాయునీల అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. కేజిబివి పరిష్కారం కాకుండా ఉన్న సమస్యలను పరిష్కారంకోసం టిపిటిఎఫ్ రాష్ట్రశాఖ మూడంచెల నిరసన కార్యక్రమంలో బాగంగా శనివారం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వద్ద ఉపాద్యాయులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కెజిబివి ఉపాద్యాయునీల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని,ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చినట్లు 27 సాధరణ సెలవులను ఇవ్వాలని,హిసోరక్టర్మీ సెలవులు మంజూరి చేయాలని, చైల్డు కేర్ సెలవులు మంజూరి చేయాలని పలు డిమాండ్లను చేశారు. ఈ కార్యక్రమంలో దంతాలపెల్లి మండల శాఖ అధ్యక్షులు రవీందర్, సీనియర్ నాయకులు రమేష్, మెహాన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సీపీఎం వినతికి స్పందన.. కోనోకార్పస్ మొక్కల తొలగింపు

**జనగామ, డిసెంబరు3 ప్రభాతవార్త :**

హరితహారం పేరుతో ఇష్టారాజ్యంగా నాటిన కోనోకార్పస్ మొక్కలతో ప్రజల ఆరోగ్యానికి పెను ముప్పు ఉండడంతో సీపీఎం ఆధ్వర్యంలో గతనెల 26న మున్సిపల్ కమిషనర్ జె.రజిత, చైర్‌పర్సన్‌కు మొక్కలను తొలగించాలని వినతిపత్రం అందచేయగా, స్పందించిన వారు శనివారం నుంచి మొక్కలను తొలగిస్తుండడంతో ఈసందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం సీనియర్‌నాయకులు బొట్ల శ్రీనివాస్, సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మాట్లాడుతూ జనగామ సూర్యాపేట రోడ్డు చౌరస్తాలో తొలగిస్తున్న మొక్కలను పరిశీలించి వాటిస్థానంలో కానుగ, పండ్ల మొక్కలను నాటాలని, వాటి ద్వారా అనేక లాభాలు ఉన్నాయన్నారు. జనగామ పట్టణమంతా పచ్చదనం పరిశుభ్రం అనే కార్యక్రమం ద్వారా తిరిగి ఉపయోగానికి వచ్చే మొక్కలను నాటాలన్నారు. అలాగే జనగామ చౌరస్తాలో సిగ్నల్‌పాయింట్ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని, నెహ్రూపార్కు దగ్గర బ్రిడ్జి ఇరువైపులా మొక్కలను తొలగించి మరమ్మతులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎండి.అజారుద్దీన్, కళ్యాణం లింగం, బొట్ల శ్రావణ్, పట్టణ నాయకులు పాల్గొన్నారు.



## బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

**దేవరుప్పుల, డిసెంబరు3 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండల కేంద్రంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు భాగాల నవీన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలని ఇందుకోసం ప్రతీ ఒక్కకార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పేరుతో దళిత యువకులను మోసం చేస్తూ నిరుద్యోగ భృతి స్తామని చెప్పి ఇప్పటివరకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసే టీఆర్ఎస్‌కు ప్రజలు రాబోయే రోజుల్లో గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు మడికొండ మహేష్, పాలడుగు ఉప్పలయ్య, స్వామి, వెంకన్న, నర్సింహా, భాస్కర్, ఉదయ్, శ్రీధర్ పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## అమరుడు శ్రీకాంత్‌చారికి ఘన నివాళి

**కొడకండ్ల, డిసెంబరు3 ప్రభాతవార్త :**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు అయినటువంటి శ్రీకాంత్‌చారి వర్ధంతి సందర్భంగా తెరసా మండలపార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు సిందె రామోజీ ఆధ్వర్యంలో మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు ఘననివాళులర్పించారు. ఈసందర్భంగా టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు సిందెరామోజీ మాట్లాడుతూ శ్రీకాంత్‌చారి మలిదశ ఉద్యమంలో మొదటి అమరుడు అని కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పేరం రాము, రైతుబంధు అధ్యక్షులు దీకొండ వెంకటేశ్వర్‌రావు, పసునూరి మధుసూదన్, మసూరం వెంకట్‌నారాయణ, కుందూరు అమరేందర్‌రెడ్డి, ఎండి.అసిఫ్, జక్కుల విజయమ్మ, కోటగిరి కుమార్, దేశగాని సతీస్, బోయిని రమేష్, కె.హరీష్ పాల్గొన్నారు.



## పోలింగ్‌కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీవో

**బచ్చన్నపేట, డిసెంబరు3 ప్రభాతవార్త :**

మండలంలోని బచ్చన్నపేట, పోచన్నపేట గ్రామంలో ఓటరు జాబితా సవరణలో భాగంగా ఆర్డీవో మధుమోహన్ పోలింగ్‌కేంద్రాన్ని సందర్శించారు. బూత్‌స్థాయి అధికారులతో ఓటరు జాబితాకు సంబంధించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. కొత్త ఓటర్ నమోదు కార్యక్రమం ఫారం-6, మరణించిన వారిని తొలగించడం, మార్పులకు సంబంధించి సవరణ చేయడానికి ఫారం8 ద్వారా దరఖాస్తు చేసుకునే విధంగా చూసుకోవాలని బీఎల్‌ఓలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వినయలత, ఆర్‌ఐ భగత్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ సుమాన్, బీఎల్‌ఓలు సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్‌కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీవో

**రఘునాథపల్లి, డిసెంబరు3 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలోని నిడిగొండగ్రామంలో ఓటరు జాబితా సవరణలో భాగంగా బూత్‌స్థాయి అధికారులతో ఓటరు జాబితాకు సంబంధించి తగుసూచనలు ఇవ్వడం జరిగింది. కొత్త ఓటరు నమోదు కార్యక్రమం ఫారం-6, మరణించిన వారిని తొలగించడం, మార్పులకు సంబంధించి సవరణ చేయడానికి ఫారం8 ద్వారా దరఖాస్తు చేసుకునే విధంగా చూసుకోవాలని బీఎల్‌ఓలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు సూపర్‌వైజర్ స్రవంతి, గిర్దావర్ బలరాం, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## కోరం లేక మండలసభ వాయిదా

*గూడూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

మండల పరిషత్ కారా ్యలయంలో శనివారం జరగాల్సిన మండల సరవ్స భ్య సమావేశం ప్రారంభం కాకుండానే వాయిదా పడింది. నిర్ధేశిత సమయానికి అవసరమైన సంఖ్యలో ఎంపిటిసి సభ్యులు హాజరు కాలేదని, కోరం లేనందున సభను వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. వాస్తవానికి శనివారం మండల సభ నిర్వహిస్తున్నట్లు అధికారులు వారం రోజుల ముందే ఎజెండా జారీ చేయగా ఈ సమావేశాన్ని వాయిదా వేయాలని ఒకరోజు ముందే ఎంపిటిసి సభ్యులు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. సిఎం కెసిఆర్ ఈనెల రెండవ వారంలో జిల్లా కేం ద్రానికి విచ్చేస్తున్న క్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ పనుల్లో తలమునకలై ఉన్నందువల్లనే మండల సభను వాయిదా వేయాలని ఎంపిపి సహా మరికొందరు ఎంపిటిసి సభ్యులు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. గతంలో సభ్యులు రాని కారణంగా గంటన్నర, రెండు గంటలు ఆలస్యంగా సభలు జరిగిన సందర్భాలు లేకపోలేదు. అయితే శనివారం మాత్రం 11.30 వరకే కోరం లేదని వాయిదా వేసారు. దీంతో మండలసభకు వచ్చిన అధికారులు ఒకరిద్దరు విశయం తెలుసుకొని వెనుదిరిగి పోయారు. ముందుగానే నిర్ణయించుకున్నప్పుడు ముందుగానే సభ వాయిదా వేస్తున ్నట్లు ప్రకటించి ఉంటే ఏ ఇబ్బంది ఉండేది కాదు.

## క్రీడాకారుడికి ఆర్థికసాయమందించిన చిలువేరు

*కేసముద్రం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

కబడ్డి క్రీడలో ప్రతిభను ప్రదర్శిస్తున్న క్రీడాకారుడికి తనవంతుగా సాయపడుతున్నాడు మండలానికి చెందిన గోపా డివిజన్ అధ్యక్షుడు



చిలువేరు సమ్మయ్యగౌడ్. మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ జానీ కుమారుడు షేక్ షాహీద్ ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడల్లో తన ప్రతిభను ప్రదర్శించి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు. కాగా జానీ బాల్య స్నేహితుడైన సమ్మయ్యగౌడ్ షాహీద్‌ను ప్రోత్సహించే ప్రయత్నం చేసాడు. అతనిని శాలువాతో సత్కరించి జాతీయ క్రీడల్లో పాల్గొనడానికి వెళ్లేందుకు అవసరమైన రవాణా చార్జీల నిమిత్తం ఆర్థికసాయమందించాడు. షాహీద్ కబడ్డీ క్రీడల్లో మరింత రాణించి ఉన్నఊరుకు, కన్న తల్లిదండ్రులకు పేరు తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మొడెం రాజు, జానీ, కంచ శ్రీనివాస్, విజేందర్, జి.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అమీర్, కుమార్, యాకాంబ్రం, మురళి పాల్గొన్నారు.

## పార్టీ గెలుపుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి

*కొడకండ్ల, డిసెంబరు3 ప్రభాతవార్త :*

మండలంలోని కడగుట్ట తండా గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు తెరాస పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గ్రామ ఇన్‌చార్జి పసునూరి మధుసూదన్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెరాసపార్టీ మంత్రి దయాకర్‌రావు గెలుపుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించి చెప్పాలన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ధరావత్ రమాదేవి, మోహన్‌నాయక్, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్య మంగ్యానాయక్, గ్రామపార్టీ అధ్యక్షుడు మాలోతు మంచానాయక్, ప్రధాన కార్యదర్శి ధరావత్ శ్రీనునాయక్ పాల్గొన్నారు.



## నిరుపేద ఆడబిడ్డ వివాహానికి పుస్తె,మట్టెలు అందచేత

*బచ్చన్నపేట, డిసెంబరు3 ప్రభాతవార్త :*

మండలంలోని బండనాగారం గ్రామానికిచెందిన మానెపల్లి లక్ష్మీ-అబ్బిరాములు దంపతుల కుమార్తె భార్గవి పెళ్లికి వాస్విక్ ఫౌండేషన్



సభ్యులు చేతుల మీదుగా పుస్తె, మట్టెలు అందచేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తాము నిరుపేదలం అని తెలియగానే వాస్విక్ ఫౌండేషన్ వారు స్పందించి ఈసాయం చేసినందుకు పౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్, వైస్‌చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నూకల రమేష్‌రెడ్డి, పల్లపురామకృష్ణ, శివరాత్రి నరేష్, మానెపల్లి శశికాంత్, మానెపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రతీ కార్యకర్త అధిష్టానానికి కట్టుబడి పనిచేయాలి

*జఫర్‌గడ్, డిసెంబరు3 ప్రభాతవార్త :*

ప్రతీ కార్యకర్త పార్టీకోసం పనిచేస్తూ పార్టీకి కట్టుబడి పనిచేయాలని మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు అన్నారు. మండలంలోని ఓబులాపూర్



గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశానుసారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో ప్రతి 200మంది ఓటర్లకు ముగ్గురు చొప్పున ఇన్‌చార్జిలను నియమించడం జరుగుతుందని దానిలో భాగంగా ఓబులాపూర్ గ్రామంలో కూడా ఇన్‌చార్జిలను నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరు పార్టీకోసం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు అనిల్, ఎంపీటీసీ చంద్రయ్య, రాపర్తిరాజ్‌కుమార్, సారయ్య, కొడారి యాకయ్య, గబ్బెట కొమురయ్య, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీపీ నాగిరెడ్డిని పరామర్శించిన మంత్రి

*పాలకుర్తి, డిసెంబరు3 ప్రభాతవార్త :*

పాలకుర్తి ఎంపీపీ నల్లనాగిరెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న నాగిరెడ్డిని శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఆయనతోపాటు నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ఉన్నారు.



## దివ్యాంగుడి దివ్యాలోచన

**- అవయవ దానానికి ముందుకు వచ్చిన దివ్యాంగుడు**

**- ప్రశంసించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక**

*మహబూబాబాద్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలో దేవాదాయ శాఖలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వందనం కవితతో పాటు ఆమె కుమారుడు పారుపల్లి సాయి ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా తమ అవయవాలను దానం చేసేందుకు అంగీకార పత్రాలను జిల్లా నేత్ర, అవయవ, శరీర దాన సంఘం కన్వీనర్ పరకాల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కె. శశాంకకు శనివారం అందచేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తన కుమారుడు సాయి



పుట్టుకతోనే శారీరక, అంగవైకల్యంతో బాధపడుతున్నాడని తన మరణానంతరం తమ అవయవాలు దానం చేయడం ద్వారా వేరేవారికి పునర్జన్మను ఇచ్చినవారమవుతామని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె. శశాంక దివ్యాంగుడైన సాయిని అభినందించి ఘనంగా సత్కరించారు. ప్రతి ఒక్కరూ ఈవిధంగానే పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు సన్యాసయ్య, నర్మద, నాగవాణి, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

*మహబూబాబాద్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

గత కొన్ని రోజుల నుండి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో



జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పరిశీలించారు. శనివారం వివిధ ప్రాంతాలలో జరుగుతున్న పనులను మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డితో కలిసి బంధం చెరువు ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు త్వరగా చేపట్టాలని త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన ఉన్న నేపథ్యంలో నాణ్యతతో చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, డీఈ ఉపేందర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదల ఉంటే విజయాలు మన సొంతమే

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

సమాజంలో ప్రతి ఒక్కరిలో పట్టుదల ఉంటే అనుకున్న లక్ష్యాన్ని చేరగలమని దానిలో భాగంగానే గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి జె. పండు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఖోఖో యందు పాల్గొని విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రెడ్యాల గ్రామ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. హీరాసింగ్, బి. వెంకన్న, వ్యాయామ ఉపాధ్యాయులు ధరావత్ మోహన్ నాయక్, శంకర్, కిషన్, రామ్మూర్తి, వెంకట లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్ కార్యాలయంలో పెచ్చులూడుతున్న స్లాబ్..!

## -ఆందోళనలో కార్యాలయ సిబ్బంది

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు3 ప్రభాతవార్త :**
స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలోని స్లాబ్ పెచ్చులూడి పడడంతో సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. ఎస్‌టీవో కార్యాలయం పక్కన స్లాబుపై నుంచి పెచ్చులూడుతున్నాయి. ముఖ్యంగా అటువైపు మరుగుదొడ్డి ఉండడంతో సిబ్బంది మరుగుదొడ్డికి వెళ్లాలన్నా అవసరాల నిమిత్తం ఎస్‌టీవో కార్యాలయానికి వెళ్లడానికి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు భయాందోళన చెందుతున్నారు. 37సంవత్సరాల క్రితం నిర్మించిన ఆ భవనం శిథిలావస్థకు చేరుకుంది. వానాకాలం స్లాబ్ కురవడంతో కార్యాలయంలో కూర్చోవాలంటే సిబ్బందికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. విధులలో భాగంగా బదిలీపై ఎందరో తహసీల్దార్లు వచ్చివెళ్లారుగానీ శిథిలావస్థకు చేరుకున్న కార్యాలయం గురించి



పట్టించుకున్న వారులేరు. కానీ ఇటీవల బదిలీపై వచినచన తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్ తహసీల్దార్ చాంబర్‌తోపాటు పక్కనున్న గదులను దాతల సహకారంతో కొంతవరకు మరమ్మతులు చేయించి కార్యాలయానికి నూతన శోభ తీసుకవచ్చారు. అదేవిధంగా ప్రస్తుతం ఎస్టీవో కార్యాలయం పక్కన స్లాబ్‌కు పెచ్చులూడి ఎప్పుడు తలమీద పడుతాయో నని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. శనవారం ఉదయం స్వీపర్ ఫ్లోర్‌ను ఊడ్చి పక్కకు వచ్చిన వెంటనే పెద్దఎత్తున పెచ్చులూడి పడి పెనుప్రమాదం తప్పింది. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని సిబ్బంది కోరుతున్నారు.

**-కలెక్టర్ దృష్టికి తీసుకపోతా..:**

కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుని పెచ్చులూడిపడుతున్నది వాస్తవమే. ఆర్ అండ్ బి ఏఈని పిలిపించి భవనాన్ని కూల్చివేయాలా లేక మరమ్మతులు చేయించాలా ఏఈ సూచనల మేరకు ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లి ఆయన ఆదేశాల మేరకు సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని స్థానిక తహసీల్దార్ లావుడ్యపూల్‌సింగ్ చౌహాన్ తెలిపారు.

# క్రిస్మస్ పండుగ నిర్వహణకు ప్రతీ నియోజకవర్గానికి రూ.2లక్షలు

## -నియోజకవర్గానికి వేయి గిఫ్ట్‌ప్యాకెట్లు పంపిణీ

## -జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గానికి రూ. 2లక్షలు, వేయి గిఫ్ట్‌ప్యాకెట్లు పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. జిల్లాలో క్రిస్మస్ పండుగ నిర్వహణను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీ, విందుభోజనం ఏర్పాట్లు చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆర్డీవోలు, తహసీల్దార్లు, వివిధ చర్చిల ఫాస్టర్లతో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందున ప్రతి నియోజకవర్గానికి వేయి గిఫ్ట్‌ప్యాకెట్లు, అలాగే విందు భోజనాల నిమిత్తం నియోజకవర్గానికి రూ. 2లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గిఫ్ట్‌ప్యాకెట్లు పంపిణీకి లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని, ఎంపికలో అనాథలు, వితంతువులు, దివ్యాంగుల కుటుంబాలకు, హెచ్ఐవీ ప్రభావితం వ్యక్తులకు, నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని కమిటీ సభ్యులు సూచించారు. ఎంపిక చేయుటలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతి నియోజకవర్గానికి ఒకస్పెషల్ ఆఫీసర్‌ను నియమించినట్లు తెలిపారు. క్రిస్మస్ వేడుకల కమిటీ విందు నిర్వహణ గిఫ్ట్ ప్యాకెట్ల పంపిణీలలో సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై ముందస్తుగా తహసీల్దార్లు చర్చిల ఫాస్టర్లతో సమావేశాలు నఇర్వహించుకుని ప్రణాళికలను రూపకల్పన చేసుకోవాలని ఆదేశించారు. పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. క్రిస్మస్ సెలబ్రేషన్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు బ్యాంకు ఖాతాను ప్రారంభించి అకౌంట్ నెంబర్‌ను సమర్పించాలని కలెక్టర్ కమిటీ సభ్యులకు తెలిపారు. నిధులను నేరుగా బ్యాంకు ఖాతాలో జమచేస్తామని తెలిపారు. గిఫ్ట్‌ప్యాకెట్లు పంపిణీలో ప్రోటోకాల్‌ను తప్పకపాటించాలనే నింబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇస్మాయిల్, వివిధ చర్చిల ఫాస్టర్లు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**



దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారపెల్లి సుధీర్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి ఎం.సబిత అధ్యఓతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సుధీర్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేకంగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, దివ్యాంగుల సాధికారత కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు పథకాల అమలుకు చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కనీస అవసరాలను తీర్చుకోవాడానికి సరిపోని దివ్యాంగుల పెన్షన్ 3116లకు పెంచిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభత్వానిదేనని, వారికి కావలసిన ఉపకరణాలు అందించి వారి ఉన్నతికి తోడ్పాటునందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, డీఎంఅండ్‌హెచ్‌వో డా. బి. సాంబశివరావు, మెప్మా, పీడీ భద్రు, అడీషనల్ డీ. ఆర్డీవో రావు, ఏఈవో శ్రీనివాసరావు, సిడిపివోలు తదితరులు పాల్గొన్నారు.

# భవిత సేవలను వినియోగించుకోవాలి

## ములుగు జిల్లా డీఈఓ పాణిని

**ములుగు టౌన్, డిసెంబర్ 03, ప్రభాతవార్త**
జిల్లా కేంద్రంలోని భవిత సెంటర్‌లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ములుగు ఎంఈఓ సామల శ్రీనివాసులు అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా విద్యాశాఖాధికారి పాణిని హాజరైనారు. సెక్టోరియల్ అధికారులు బద్దం సుదర్శన్ రెడ్డి, సాంబయ్య, అర్షం రాజు, సైన్స్ అధికారి జయదేవ్‌లు పాల్గొనగా ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ మాట్లాడుతూ దివ్యాంగులుగా పుట్టడం శాపంగా అనుకోకుండా ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. దివ్యాంగులు అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలని, భవిత సెంటర్ సేవలను దివ్యాంగుల తల్లిదండ్రులు ఉపయోగించుకుని విద్యలో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం వివిధ క్రీడా, డ్రాయింగ్ పోటీలలో విజేతలైన దివ్యాంగ విద్యార్థులకు అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీలు సానికొమ్ము సుబ్బారెడ్డి, జాటోత్ రవి, కార్యాలయ సిబ్బంది స్వప్నలత, శంకర్, కేతమని, సీఆర్పీ తిరుమల పాల్గొన్నారు.

# తూకంలో మోసం చేస్తున్నారంటూ రైతుల ఆందోళన

**చెన్నారావుపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**
వరి ధాన్యం తూకంలో మోసం జరుగుతుందంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేసిన సంఘటన మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో శనివారం నెలకొంది. గత కొద్ది రోజుల నుంచి వరికోత పనులు మొదలు కాగా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

**ఒక్కో బస్తా 42 కిలోల చొప్పున తూకం....**

కాగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కో బస్తాను 40 కిలోల చొప్పున కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కాని బస్తా బరువు పోను తాలు మూలంగా 41 కిలోలు కాంటా కావాల్సి ఉండగా కొనుగోలు కేంద్రం వద్ద మాత్రం అలా జరగడం లేదని రైతులు పేర్కొంటున్నారు. తూకం 42 కిలోలు పెడుతున్నారన్నారు. మార్కెటింగ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు కల్లాల్లో ఆరబోసిన వరి ధాన్యం పూర్తిగా ఎండాక



యంత్రంతో తూర్పార పట్టాక మ్చారింగ్ వచ్చిన వాటికి 41 కిలో తూకం వేయాల్సి ఉండగా ఆ పనులన్ని పూర్తి చేసినప్పటికి 42 కిలోలు జోకుతున్నారన్నారు.

**రైతుల ఆందోళన**

కాగా ఎల్లాయిగూడెం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 42 తూకం వేయడం వల్ల తాము నష్టపోతామంటున్నారు. ఇలా ఒక్కో క్వింటాకు మూడు కిలోలు అదనంగా తూకం వేయడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర ఏమో కాని నష్టం వాటిల్లే పరిస్థితి నెలకొందంటున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సైతం ఆరబోసి తూర్పార పట్టి తాము కష్టపడుతున్నా ఇలా చేయడం సరికాదంటున్నారు. దీనిపై సంబందిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు ఎదురబోయిన భద్రయ్య, భూక్య రవి వాంకుటోతు శ్రీను, కుమారస్వామి, కర్రె రాజ్‌కుమార్, వేముల రవి తదితరులు కోరుతున్నారు. ఈ విషయంపై సొసైటి సీఈవో చిట్టె రవి ప్రభాతవార్తతో మాట్లాడుతూ నిబంధనల మేరకే కొనుగోలు చేస్తున్నామని ఎవరైనా రైతులు తమ దృష్టికి తీసుకొస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

